# ప్రభాత సమాచారం


https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ సోమవారం | 17 నవంబర్ 2025 | ■ 13 పేజీలు


■ విద్యార్థినులు స్నానం చేస్తుండగా క్యాప్చర్
■ హాస్టల్ వార్డెన్ ఆనందరావు దారుణం
■ పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు
■ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలింపు..
■ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్..
■ ఆదిలాబాద్ జిల్లా బేల మండలం చాంద్‌పల్లి ఆశ్రమ పాఠశాలలో ఘటన
■ ఆశ్రమ పాఠశాలకు వచ్చిన షీ టీం అధికారులకు విషయం తెలిపిన బాలికలు



## బాలికల న్యూడ్ వీడియోలు

11



# తెల్ల బోయిన బంగారం..!

## పత్తికి దక్కని మద్దతు ధర

■ పంటను విక్రయించేందుకు రైతులకు తప్పని తిప్పలు ■ రూ. 5వేల నుంచి 7వేల మధ్యనే క్వింటా విక్రయాలు
■ వ్యాపారులు, సీసీఐ నిబంధనలతో భారీగా నష్టపోతున్న అన్నదాతలు ■ కపాస్ కిసాన్ యాప్‌తో తప్పని ఇబ్బందులు
■ నేటి నుంచి కొనుగోలు నిలిపివేసిన వ్యాపారులు, మిల్లుల యజమానులు ■ నిబంధనలు సడలించాలని బంద్ ప్రకటించిన ట్రేడర్స్
■ సీసీఐత ఆంక్షలే కారణమంటున్న జిన్నింగ్‌త మిల్లుల యజమానులు ■ ఆందోళన వ్యక్తం చేస్తున్న పత్తి రైతులు

ఈ ఏడాది పత్తి రైతులకు కష్టాలు తప్పడం లేదు. ఎన్నో అవస్తలు పడి పత్తిని పండిస్తే అమ్మేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారుల నిర్ణయాలు, సీసీఐ నిబంధనలు రైతుకు కష్టాలు తెచ్చిపెడుతున్నాయి. పంటను అమ్మేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పత్తిని కొనుగోలు చేయాల్సిన సీసీఐ నిబంధనల పేరు మీద ఆంక్షలు విధిస్తుం డటంతో దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు 4,992 మంది రైతుల నుంచి 83,600 క్వింటాళ్లు పత్తిని కొనుగోలు చేశారు. ఇందులో సీసీఐ 56,700 క్వింటాళ్లు కొనుగోలు చేయగా 3,344 మంది విక్రయించారు. 1648 మంది రైతులు ప్రైవేట్ వ్యాపారులకు పత్తిని విక్రయించారు. 26,900 క్వింటాళ్ల పత్తిని ప్రైవేటు వ్యాపారులు రైతుల వద్ద నుంచి కొనుగోలు చేశారు. సీసీఐ నామమాత్రంగానే కొనుగోలు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం పత్తికి 8,110 రూపాయలు ధర నిర్ణయించగా రైతు లు మాత్రం 5 వేల నుంచి 7వేల మధ్యనే క్వింటా అమ్మకాలు చేస్తున్నారు. కాగా సీసీఐ విధించిన నిబంధనలను వ్యతిరేకిస్తూ జిన్నింగ్ యాజమాన్యాలు నేటి నుంచి నివరధిక బంద్ పాటిస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో సీసీఐతో పాటు ప్రైవేట్ కొనుగోళ్లు పూర్తిగా స్తంభించనున్నాయి.

-ఆదిలాబాద్ ప్రతినిధి, ప్రభాత సమాచారం

11

## కంకాలమ్మ జాతరకు పోటెత్తిన భక్తజనం

■ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి తరలి వచ్చిన వేలాది మంది భక్తులు
■ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన టీటీడీ..
■ ప్రత్యేక పూజలు నిర్వహించిన కలెక్టర్ దంపతులు



10

కౌటాల మండల కేంద్రంలోని కంకలమ్మ గుట్ట (మేదరిగిరి)పై ఉన్న కంకలమ్మ-కేతేశ్వర స్వామి ఆలయ 21వ మహాజాతర మహోత్సవానికి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి జిల్లా నుంచే కాక మహారాష్ట్ర, కర్ణాటక, చతీస్‌ఘడ్ రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా భక్తులు తరలిరావడంతో గుట్ట జనసంద్రంగా మారింది. ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. టీటీడీ ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే కుటుంబ సమేతంగా, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. ఆలయకమిటీ సభ్యులు వారిని సన్మానించారు. కాగజ్‌నగర్ డీఎస్పీ ఎండీ వహిదుద్దీన్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



'పాద్దునడకతో ప్రజల వద్దకు'

## కనిపించని ఆహ్లాదం.. పచ్చదనమంతా ఉత్తిదేనా?

■ ప్రకృతి వనంలో మొక్కలు.. విరిగిన ఆట వస్తువులు
■ నిర్వహణ లేక ముళ్లపొదల్లోనే కనిపిస్తున్న మొక్కలు
■ కొరవడిన జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ
■ నిర్వహణపై పంచాయతీలకు చిత్తశుద్ధి కరువు



వివరాలు 2లో



## వారికి ప్రసవం పునర్జన్మే..

ఏఐ యుగంలోనూ మారుమూల గ్రామాలకు సరైన రవాణా సౌకర్యం లేక వైద్యానికి గిరిజనులు పడరాని పాట్లు పడుతున్నారు. వంతెన లేకపోవడంతో ఓ నిండు గర్భిణి ప్రయాణానికి ఎడ్లబండే దిక్కయింది. ఈ ఘటన దహెగాం మండలంలో ఆదివారం చోటు చేసుకుంది.

■ పురిటినొప్పులతో ఎడ్లబండిపై అవస్థలు పడుతూ వాగు దాటిన గర్భిణి
■ సరైన రోడ్డు లేక.. అంబులెన్స్ రాలేక ఆదివాసీలకు తప్పని తిప్పలు
■ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాగులు, వంకలు దాటుతున్న గర్భిణులు

## కమ్మేసిన పొగమంచు..



ఆదిలాబాద్ జిల్లాలో ఆదివారం పొగమంచు ఆవరించి ప్రజలను గిలిగింతలు పెట్టింది. తెల్లవారు జామున నుంచి ఉదయం పది గంటల వరకు పొగమంచు వాతావరణం వీడలేదు. ఓవైపు చలి ఉన్న మరోవైపు మంచును చీల్చుకుంటూ సూర్యుడు లోకానికి వెలుగులు పంచాడు. తనదైన నులి వెచ్చని కిరణాలతో చలి నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించాడు. పొగ మంచు జిల్లా వాసులను కనువిందు చేసింది. రోడ్లు, ఖాళీ ప్రదేశాలు, పంట పొలాలు ఎటుచూసినా పొగ మంచు దట్టంగా పరుచుకోవడంతో రోడ్లు పూర్తిగా మసక బారిపోయాయి. మొత్తం మీద పొగ మంచుతో ఆదిలాబాద్ జిల్లా మరో కాశ్మీర్‌లాగా అందాలతో ఆకర్షణీయంగా కనిపిస్తూ మంత్ర ముగ్ధుల్ని చేసింది.

11

# అహల్లాదం పంచని.. పల్లె ప్రకృతి వనం

- కనిపించని ఆహ్లాదం.. పచ్చదనమంతా ఉత్తిదేనా?
- ప్రకృతి వనంలో మొక్కలు.. విరిగిన ఆట వస్తువులు
- నిర్వహణ లేక ముళ్లపొదల్లోనే కనిపిస్తున్న మొక్కలు
- కొరవడిన జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ
- నిర్వహణపై పంచాయతీలకు చిత్తశుద్ధి కరువు



**లోకేశ్వరం, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
గ్రామాల్లో ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు ఏర్పాటు చేసిన పల్లెప్రకృతి వనాల్లో అడుగుపెట్టే నాథుడే కరువయ్యాడు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రకృతి వనాల వైపు పంచాయతీ సిబ్బంది కన్నెత్తయిన చూడడం లేదు. దీంతో పిచ్చిమొక్కలు, ముళ్లపొదల్లోనే పల్లె




ప్రకృతి వనాలు కనిపిస్తున్నాయి. జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాథమిక పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం ప్రజలకు అహల్లాదాన్ని పంచడం లేదు.ప్రభుత్వం పచ్చదనంతో పాటు పల్లె ప్రకృతి వనాల్లో చిన్నారుల కోసం వివిధ రకాల ఆట వస్తువులను ఏర్పాటు చేసింది. అయితే ఏడాదిన్నర క్రితం సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది.పట్టణాల్లోని గార్డెన్లకు దీటుగా గ్రామాల్లోనే పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. స్థానికులు సైతం సెలవు రోజుల్లో కుటుంబ సమేతంగా పల్లె ప్రకృతి వనాలకు వెళ్లి ప్రకృతి అందాలను తిలకించి అస్వాదించారు.పల్లె ప్రకృతి వనాల్లో వివిధ రకాల పూల మొక్కలతో పాటు ప్రత్యేకమైన గడ్డిని ఏర్పాటు చేయడంతో స్థానికులు అనందం వ్యక్తం చేశారు.అనంతరం పల్లె ప్రకృతి వనంలో చిన్నారులు ఆట వస్తువులతో అనందం పొందేవారు. పల్లె ప్రకృతి వనంలోని ఆట వస్తువులు విరిగిపోయాయి. అట వస్తువుల మరమ్మత్తుతో పాటు ప్రకృతి



వనం నిర్వహణకు నిధుల కొరత వల్ల పనులు ముందుకు సాగడం లేదు. ఆటలు అడడానికి ఎంతో ఆశతో వచ్చే చిన్నారులు నిరాశతో వెనుదిరుగుతున్నారు.గ్రామ పంచాయతీ అధ్వర్యంలో పిచ్చి మొక్కలను తొలగించడంతోపాటు ఇతర పనులు చేపట్టిన ఆట వస్తువుల మరమ్మతులు పనులు ముందుకు సాగడం లేదు.ఉన్నతాధికారులు స్పందించి ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే ప్రకృతి వనంలోని ఆట వస్తువులకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. అధ్యాత్మిక అనందాన్ని



పొందడంతో పాటు ప్రకృతి అందాన్ని తిలకించడానికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు సైతం తరలివస్తుంటారు. ఏది ఏమైనా ముధోల్‌కు మణిహారంగా ఉన్న పల్లె ప్రకృతి వనం పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని స్థానికులు సైతం కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి సుప్రియ వివరణ కోరగా పల్లె ప్రకృతి వనంలోని ఆట వస్తువుల మరమ్మతుకు నిధుల కొరత ఉందని త్వరలోనే బాగు చేయిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా ఇప్పటికే గ్రామ పంచాయతీ సిబ్బందిచే పిచ్చి మొక్కలను తొలగించడంతోపాటు పూల మొక్కల చుట్టూ ఉన్న గడ్డిని తీసి వేసామన్నారు.ఉన్నత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తామని తెలిపారు.పల్లె ప్రకృతి వనం నిర్వహణపై దృష్టి సారించామన్నారు.



## నియోజకవర్గాల్లో రోడ్ల అభివృద్ధికి నిధులు ఇవ్వండి

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీ

**లోకేశ్వరం, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
కేంద్ర మంత్రి నితిన్ గట్కరీని ఆదివారం మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో బీజేపీ ఎం.పి ఈటెల రాజేందర్, ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవర్ రామరావ్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ముధోల్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీకి ఎమ్మెల్యే పవర్ రామరావ్ పటేల్ వినతి పత్రాన్ని అందించారు. బాసర నుండి మాహుర్ జాతీయ రహదారి అనుసంధానానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, రహదారి నిర్మాణ అంశంపై మంత్రితో ఎమ్మెల్యే పటేల్ చర్చించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద మొత్తంలో రోడ్ల నిర్మాణానికి నిధులు అవసరమని, ఆయన మంత్రికి వినతి పత్రాన్ని అందించారు. అదేవిధంగా నియోజకవర్గంలో పలు సమస్యలపై చర్చించారు. రహదారులకు నిధులు మంజూరు విషయంలో కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే పటేల్ తెలియజేశారు.



# సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి



**జైనూర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రం లోని మార్కెట్ కమిటీ గోదాంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోయా కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత రైతుల ను శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వరంగ సంస్థల్లో పంట ధాన్యాలు అమ్ముకునేందుకు రైతులందరికి ఆవకాశంకల్పించేలా చర్యలు తీసుకుంటున్నామ న్నారు. గిరిజన ప్రాంతంలో అనేక మంది గిరిజన రైతులు పంటల వివరాలు ఆన్‌లైన్ నమోదు కాలేదని దీంతో రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారని పేర్కొన్నారు. ఆదేవిధంగా గిరిజనేతర రైతుల పంట ధాన్యాలు ఆన్‌లైన్‌లో లేనందున వారు అనేక విధాలుగా నష్టపోతున్నారన్నారు. వారి పంట ధాన్యాలు ప్రభుత్వ రంగ సంస్థల ద్వార కొనుగోలు చేయాలని ఈ నెల 15న కలెక్టర్‌కు వివరించామని, త్వరలో గిరిజనేతర రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. మండ లంలో నెలకొన్న సమస్యల్ని సాధ్యమైనంత వరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని భరోసా కల్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్‌రావు మాట్లాడుతు ప్రభు త్వం రైతుల పంట ధాన్యాలకు సరైన మద్దతు ధర కల్పిస్తోందన్నారు. క్వింటాలు సోయా 6,328 రూపాయల మద్దతు ధర కల్పిస్తుందన్నారు. ఆదేవిధంగా 12 శాతం తేమ కలిగి ఉండాలని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి జాడి వెంకటి సోయా కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో సహకార చైర్మన్ కొడప హన్నుపటేల్, గంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావ్, సీఈవో సోనకాంబ్లే జనార్ధన్, బీఆర్ఎస్ మండల ఇంతీయాజ్‌లాల, ఉపాధ్యక్షులు ఆత్రం శంకర్, మాజీ ఎంపీటీసీ కుంర భగ్వంత్‌రావ్, నాయకులు లక్యా నాయక్, నాగర్ గోజే విశ్వాంబర్, మాజీ సర్పంచులు కుంర శాంరావ్, మేస్రాం నాగోరావ్, మడావి భీంరావ్, అఫ్సరోద్దిన్, ఉత్తం, ఖదీర్, అయ్యుబ్, కాంగ్రెస్ పార్టీ నాయ కులు మేస్రాం అంబాజీరావ్, మార్కెట్ సిబ్బంది బబ్లు, గాయక్‌వాడ్ దత్త తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలకు జాగ్రత్తలు పాటించాలి

### వారంలో జిల్లాలో 11 ఫిర్యాదులు
### ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
దేశవ్యాప్తంగా రోజురోజుకు సరికొత్త రీతులలో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తున్న సందర్భంలో, జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా పోలీసులు దానికి తగ్గట్టుగా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలను చైతన్యపరచడం జరుగుతుందని జిల్లా అఖిల్ మహాజన్ తెలియజేశారు. ఈవారం జిల్లా సైబర్ కార్యాలయానికి 11 ఫిర్యాదులు అందాయని తెలియజేశారు. సైబర్ నేరానికి గురైన వెంటనే ప్రజలు 1930కి సంప్రదించాలన్నారు. సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదులను నమోదు చేయాలి. ఆర్థిక పరమైన నష్టాలు జరిగిన వెంటనే బాధితులు గ్రహించి ఫిర్యాదు చేసిన ఎడల పోగొట్టుకున్న డబ్బు బ్యాంకుల నందు ఆపి ఉంచే విధంగా చర్యలు జరుగుతాయని తెలిపారు. సైబర్ క్రైమ్‌లో గోల్డెన్ అవర్ ముఖ్యమైనదని గంటలోపు ఫిర్యాదు చేసిన బాధితులకు పూర్తి న్యాయం జరిగే ఆస్కారం ఎక్కువ శాతం ఉన్నందున, మోసపోయినామని గ్రహించిన వెంటనే




ఫిర్యాదులను త్వరగా నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో ఏఐ ఆధారిత వీడియోకాల్స్‌తో ప్రజలను మోసం చేసి డబ్బులను అడిగి ప్రయత్నాలు జరుగుతున్నాయని వాట పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాలలో ముఖ్యంగా డబ్బు అవసరం ఉన్నవాళ్లకు సైబర్ నేరగాళ్లు లోన్ ఆశతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులను అందజేస్తామని మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం డబ్బు చెల్లించాలి అంటూ మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయని తెలిపారు. ఆన్లైన్ నందు ఫేక్ కస్టమర్ కేర్ నెంబర్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయన్నారు.

## బోథ్‌లో అలరించిన సాధనసూరుల విన్యాసాలు

**బోథ్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయం వద్ద ఆదివారం సాధన సూరుల విన్యాసాలు గ్రామస్థులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పద్మశాలి వంశీయుల ఆచారంగా ఎన్నో సంవత్సరాలుగా సాధనసూరులు ఆట విన్యాసాలు చేస్తూ అందరినీ అలరించుకుంటూ ఊరూరు తిరుగుతూ ఆదివారం బోథ్ పట్టణంలో ఉదయం నుండే ఆట మొదలు పెట్టామన్నారు. ఈ కార్యక్రమం బోథ్ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సాధనసూరుల ఆటను ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలు ఆట విన్యాసాలు చూసి మంత్ర ముగ్ధులయ్యారన్నారు.








# లోకేశ్వరం శివాలయంలో అష్ట నాగ కాలభైరవ సమేత ద్వాదశ జ్యోతిర్లింగ ప్రతిష్ఠా

■ మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమారుడు
■ వేలాదితరలివచ్చిన భక్తులు ■ భక్తులకు అన్నదానం

**లోకేశ్వరం, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని లోకేశ్వర శివాలయంలో ఆదివారం భక్తి సంద్రంగా శ్రీ అష్ట నాగ కాలభైరవ సమేత శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ ప్రాంగణం వేద మంత్రోచ్చారణలతో మార్మోగింది. ఈ మహోత్సవానికి ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ పెద్ద కుమారుడు డాక్టర్ సతీష్ పవార్, మేనల్లుడు శివాజీ పటేల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఇద్దరూ వేదపండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. తదుపరి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని డాక్టర్ సతీష్ పవార్ ప్రారంభించారు. భక్తులకు శ్రద్ధతో అన్నప్రసాదం అందజేశారు. మహోత్సవాన్ని ఆనందంగా ఆస్వాదించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాదవ్ రాజేష్ బాబు, ఆధ్యాత్మికత, సామాజిక సేవ, ప్రజా భాగస్వామ్యంతో మహోత్సవం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాజశేఖర్,ఆలయ పూజారి అమూల్ పంతులు, మాజీ సర్పంచ్ శ్రీధర్,మరియు సౌజన్య కపిల్,మాజీ భాజపా మండలం అధ్యక్షులు జై సాగర్ రావు,విడిసి అధ్యక్షులు నీలగిరి గంగాధర్,క్యాషియర్ ఉప్రి నాగేష్, బిజెపి మండల అధ్యక్షులు సాయన్న, సీనియర్ నాయకులు మండే శ్రీధర్,మాజీ పిఎస్‌సిఎస్ చైర్మన్ చిన్నారావు, మాజీ ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాజశేఖర్, ఆలయ పూజారి అమూల్ పంతులు,మాజీ సర్పంచ్ శ్రీధర్, మరియు సౌజన్య కపిల్,మాజీ భాజపా మండలం అధ్యక్షులు జైసాగర్ రావు,విడిసి అధ్యక్షులు నీలగిరి గంగాధర్, క్యాషియర్ ఉప్రి నాగేష్,బిజెపి మండల అధ్యక్షులు సాయన్న, సీనియర్ నాయకులు మండే శ్రీధర్,మాజీ పిఎస్‌సిఎస్ చైర్మన్ చిన్నారావు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, బిజెపి నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పిల్లలు పెద్దలు వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సర్పంచులు,ఎంపీటీసీలు, మరియు గ్రామ ప్రజలు పిల్లలు పెద్దలు వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విగ్రహ ప్రతిష్ఠాపన అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మూసిన బ్యారేజ్ గేట్లు పొలాల్లోకి నీరు

**మామడ, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
అహర్నిశలు కష్టపడి పండించిన వరిపంట చేతికి వచ్చే సమయంలో సదర్ మట్ మినీ బ్యారేజ్ గేట్లు మూసివేయడంతో పంట పొలాల్లోకి నీరు చేరి వరికోతలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోయారు. ఆదివారం రైతులు డ్యామ్ వద్దకు చేరుకుని 5 రోజుల్లో వరి కోయడం పూర్తి అవుతుందని, అంతవరకు గేట్లను మూయవద్దని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి పంటను సాగు చేశామని, నీటిని నిల్వ చేయడంతో వరి కోయడానికి అనేక అవస్థలు పడుతున్నామన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దృష్టికి రైతులు తీసుకువెళ్లగా, వెంటనే ఎమ్మెల్యే స్పందించి అధికారులతో మాట్లాడి గేట్లను ఓపెన్ చేయాలని సూచించారు. రైతులు పూర్తిగా వరిని కోసిన తర్వాతనే గేట్లను మూసివేయాలన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన అక్షరకు సన్మానం

**లోకేశ్వరం, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
బైంసా పట్టణంలోని కిసాన్‌గల్లీకి చెందిన మల్లేష్ కుమార్తె అక్షర ఎంబీబీఎస్ లో సీటు సంపాదించింది. ఆదివారం మల్లేష్ మిత్రబృందం ఆధ్వర్యంలో అక్షరాకు సన్మానించి స్వీటు తినిపించారు. తమ మిత్ర బృందం నుండి ఎంబీబీఎస్‌లో సీటు సంపాదించడం ఆనందంగా ఉందన్నారు. అక్షరాకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక లోక్ అదాలత్‌కు విశేష స్పందన

**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
**3538 కేసుల పరిష్కారం**



**ఆదిలాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
ఆదివారం నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమానికి జిల్లా ప్రజల నుండి భారీ స్పందన వచ్చిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. లోక్ అదాలత్ కార్యక్రమంలో పరిష్కరించిన కేసుల వివరాలను ఓ ప్రకటనలో వెల్లడించారు. రాజీమార్గమే.. రాజమార్గం అంటూ జిల్లా ప్రజలు విశేష స్పందనను చూయించి రాజీ కుదుర్చుకొని ఇరువర్గాల కక్షిదారులు కేసులను పరిష్కరించుకున్నారని అన్నారు. జిల్లాలో మొత్తం 3538 కేసులుగా గుర్తించినట్లు తెలిపారు. ఇందులో ఐపిసి కేసులు 300 పరిష్కరించగా, 577 ఈ పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 2661 ఉండగా వాటికి రూ26,61,000/- జరిమానా విధించినట్లు తెలిపారు. వీటన్నింటికీ అదనంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన 57 సైబర్ క్రైమ్ కేసులలో బాధితులు పోగొట్టుకున్న 10,50,880/- ఉత్తర్వులు వచ్చినట్టు, వచ్చిన వాటిలో డబ్బులో రూ 1,25,853/- తిరిగి వారి అకౌంట్లో జమ అయినట్టు తెలిపారు. ఎఫ్ఐఆర్ కేసులలో ఈ పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, మరియు ఎక్సైజ్ కేసులు, నేర నిరూపణ ఉన్న నిందితులు స్వయంగా న్యాయస్థానాలకు హాజరై తప్పులను ఒప్పుకోవడంతో ఈ కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కొట్లాట, భార్యాభర్తల మధ్య గల వివాహ సంబంధమైన వివాదములు, అత్తింటి వారి వేధింపులు, అన్ని రకాల క్రిమినల్ కేసులు, నిందితులు బాధితులు కలిసి హాజరై రాజీమార్గంలో రాజీ పడటంతో కేసులను కొట్టివేసినట్లు తెలిపారు. కేసులను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తూ విధులను నిర్వర్తించిన కోర్టు డ్యూటీ అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పోలీసు వ్యవస్థతో వివిధ సమావేశాలు ఏర్పాటు చేస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిరోజు శాంతి భద్రతల సమస్యలను పరిరక్షిస్తూ అదేవిధంగా కోర్టు డ్యూటీ విధులను పర్యవేక్షిస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషిచేసిన పోలీసు సిబ్బంది ఆదిలాబాద్ డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి, సైబర్ క్రైమ్ డిఎస్పి హసిబిల్లా, ఎస్ఐలు నరేష్, హకీం, సిబ్బంది వెంకటమ్మ, సుభాష్ యాదవ్, శ్రీనివాస్, లఖన్, వినోద్ సిబ్బంది తదితరులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ముధోల్‌లో డిఫెన్సివ్ డ్రైవింగ్‌పై అవగాహన

**లోకేశ్వరం, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లో జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక బస్టాండ్ ఏరియాలో ముధోల్ ఎస్ఐ బిట్ల పెర్సిస్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, వాహనదారులకు డిఫెన్సివ్ డ్రైవింగ్ పై అవగాహన కల్పించారు. రోడ్డుపై డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పరిసరాలను ముందుగానే గమనిస్తూ డ్రైవింగ్ చేయాలని ఎస్ఐ సూచించారు. డిఫెన్స్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఎదుటివారి తప్పిదాలను తప్పని సరిగా డ్రైవింగ్ చేసేటప్పుడు గమనించాలన్నారు.దీంతో ప్రమాదాల నుండి రక్షించుకోవచ్చన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డిఫెన్సి డ్రైవింగ్ పై ప్రతి ఒక్క డ్రైవర్ కు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ పద్ధతిని వాహనదారులు తప్పనిసరిగా పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. నిర్మల్ పోలీస్ మీ పోలీస్ అని అన్నారు. ఈకార్యక్రమంలో పోలిస్ సిబ్బంది, ఆటో డ్రైవర్‌లు, తదితరులు పాల్గొన్నారు.




## బస్టాండ్‌లో నగలు చోరీ

**ఆదిలాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**



ఆర్టీసీ బస్టాండ్‌లో ఆదివారం భారీ చోరీ చోటుచేసుకుంది. హర్యానాకు చెందిన గుర్మిత్ ఆదిలాబాద్ వ్యాపారులకు వెండి అభరణాలను సరఫరా చేస్తుంటాడు. ఈ నేపథ్యంలో ఆదివారం తన బ్యాగులో రూ.95 వేల నగదు, 5 కిలోల వెండి అభరణాలతో బస్టాండ్‌కు వచ్చాడు. ఈ క్రమంలో ఒక బస్సులో తన సంచిని ఉంచి కిందకి దిగి మళ్లీ బస్సు ఎక్కి చూడగా సంచి కనబడలేదు. దీంతోటూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సీఐ నాగరాజు తెలిపారు.

## కేజీబీవీ పాఠశాలలో పోలీస్ అక్క కార్యక్రమం

**నిర్మల్ :** నిర్మల్ జిల్లాలో ఆదివారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు నారిశక్తి పోలీస్ షీ టీం మహిళా పోలీసులు పోలీస్ అక్క కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులతో కలిసి షీ టీం నిర్వహిస్తున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మహిళా పోలీసులు పాల్గొన్నారు.



# సోయా రైతుకు తప్పని తేమ కష్టాలు

- సోయా రైతును మళ్లీ ముంచారు!
- విక్రయించిన పంట వాపస్..
- పంటను తిరిగి పంపుతున్న నాఫెడ్
- ఇప్పటికే కుంటాలకు చేరిన రెండు లారీలు
- అధికారులు నాణ్యత పరీక్షించి, గోదాములకు పంపినా అంగీకరించని వ్యాపారులు
- 20శాతం కోతకు సరే అంటే దించుకుంటామని పట్టు



**కుంటాల, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
వ్యాపారులు సోయపంట రైతులను మరోసారి నిలువుగా ముంచారు. రెండు నెలలపాటు కంటికి రెప్పలా సోయ పంటను కొనుగోలు కేంద్రంలో పోసి నాణ్యత ప్రమాణాల ప్రకారం తూకం వేసి, గోదాములకు తరలిస్తే.. సోయపంటను నిలువ చేసుకోవాల్సిన నాఫెడ్ అధికారులు ప్రభుత్వం కొన్న సోయపంట నాసిరకం అంటూ తిరిగి కొనుగోలు కేంద్రాలకు వాపాస్ పంపడం చర్చనీయాంశంగా మారింది. అసలే ఆలస్యంగా ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు సోయ పంటను అమ్మారు. తూకం వేసి గోదాములకు తరలిస్తే ఈ పంట మాకొద్దు అంటూ వ్యాపారులు సోయ బ్యాగులను వెనక్కి పంపుతున్నారు. నిర్మల్ జిల్లాలో సుమారు లక్ష ఎకరాలు సోయపంట సాగు చేయగా ప్రభుత్వం పది రోజుల క్రితం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ప్రభుత్వం రూ.5,310 మద్దతు ధర నిర్ణయించగా.. ప్రైవేట్‌లో రూ.4,200 కి కొంటున్నారు. ప్రభుత్వం ఇస్తున్న ధరకు అమ్మేందుకు రైతులు కొనుగోలు కూపన్ల కోసం పడరాన్ని పాట్లుపడ్డారు. కూపన్ అందిన తర్వాత కొనుగోలు కేంద్రాల్లో తేమశాతం పరిశీలించి, నాణ్యతగా ఉందని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు గుర్తించిన తర్వాతే కొన్నారు. పంటను కొనుగోలు చేసి నాఫెడ్ సంస్థకు లారీల్లో తరలించారు. ఇలా నిర్మల్ జిల్లాలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కుంటాల, కుబీర్, తానూ టరు, భైంసా, ముధోల్, బాసర, సారంగాపూర్, నిర్మల్ మండలాల్లో కొనుగోలు చేసిన సోయను నాఫెడ్ గోదాములకు నిలువ ఉంచుకునేందుకు పంపారు. అక్కడ సోయా నాణ్యతగా లేదు అంటూ లారీలను తిప్పి పంపడంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది. నాలుగు రోజుల క్రితం కుంటాల సొసైటీకి చెందిన సోయా లారీలను గోదాముకు తరలిస్తే అక్కడి వ్యాపారులు సోయా పంట నాసిరకం అంటూ రెండు లారీలను తిరిగి పంపారు.

**వంద కిలోలకు 20 కిలోలు తగ్గిస్తేనే సరి..**
పంట పండించిన రైతులను అనేక విధాలుగా మోసం చేస్తున్న వ్యాపారులు ఇప్పుడు నాణ్యత పేరుతో కొనుగోలు చేసిన పంటలో కోత ఒప్పుకుంటేనే స్వీకరిస్తామంటూ మెలికలు పెట్టడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో నిబంధనల ప్రకారం సంబంధిత అధికారులు తేమ శాతాన్ని పరిశీలించిన తర్వాతనే తూకం వేస్తున్నారు. ఇక్కడ కొనుగోలు చేసి గోదాములకు పంపిన తర్వాత అది నాసిరకంగా ఉన్నదంటూ వ్యాపారులు మెళిక పెడుతున్నారు. 20శాతం నష్టానికి ఒప్పుకుంటేనే కొనుగోలు చేస్తామని సొసైటీ అధికారులకు, రైతులకు సమాచారం ఇస్తున్నారు. అంటే 100 కిలోల బస్తాను 80 కిలోలకు లెక్కించి డబ్బులు రైతు ఖాతాలో జమ చేస్తారు. వ్యాపారులు సిండికేట్‌గా మారి, తాము చెప్పిన డిమాండ్‌కు అంగీకరిస్తేనే దించుకుంటామని లేకపోతే వాపస్ తీసుకెళ్లాలని మొండికేస్తున్నారు. దీంతో లారీలు గోదాముల వద్ద రెండు మూడు రోజుల నుంచి నిలిచిపోవడం వల్ల రవాణా చార్జీలు భారంగా మారుతున్నాయి. ఈ చార్జీలు కూడా రైతులపైనే మోపుతున్నారు. గోదాములకు వెళ్లిన సోయపంట తిరిగి వస్తే రైతులు మళ్లీ ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకోవాల్సి వస్తుంది. దీంతో రైతులు మరింత నష్టపోయే ప్రమాదం ఉంది. జిల్లా మార్క్‌ఫెడ్ అధికారుల దృష్టికి రైతులు ఈ సమస్యను తీసుకెళ్లినా వారు చేతులు ఎత్తివేయడంతో తమ పరిస్థితి ఏం కావాలని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి గోదాములకు తరలించిన సోయపంట తిరిగి రాకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లతో గెలిచారు




**ఆదిలాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లతో కాంగ్రెస్ పార్టీ గెలిచిందే.. తప్ప ప్రజాదారణతో కాదని.. మాజీ మంత్రి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న అన్నారు. ఆదివారం ఆదిలాబాద్‌లో సోషల్ వర్కర్ నిజాముద్దీన్‌తో పాటు ఆయన ఆధ్వర్యంలో దాదాపు 300 వందల మంది బీఆర్ఎస్‌లో చేరగా.. వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా జోగురామన్న మాట్లాడుతూ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమవుతోందన్నారు. పదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సమగ్ర సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. అమలు సాధ్యం కాని హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనతో విసుగు చెంది ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ లోకి చేరుతున్నారని. రానున్న రోజుల్లో ఏఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇందులో నాయకులు అజయ్, యూనిస్ అక్బానీ, సాజీతోద్దీన్ పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



**ఆసిఫాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
భాష, సాహిత్యం, సాంస్కృతిక చైతన్యం పరిఢవిల్లడానికి, భావి తరాలకు దారులు చూపే విజ్ఞాన బాండగారాలు గ్రంథాలయాలు అని విశ్రాంత పరీక్షల సహాయ కమిషనర్ మర్యాల ఉదయ్ బాబు అన్నారు. 58వ గ్రంథాలయా వారోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన కవి సమ్మేళనం, వ్యాస రచన పోటీలు కార్యక్రమనికి ముఖ్యఅధితిగా పాల్గొని ప్రసంగిస్తూ పుస్తక పఠనంతో మేధా శక్తిని విజ్ఞానాన్ని పెంపొందించవచ్చుని, విద్యార్థులు విద్యార్థి దశనుంచే పుస్తక పఠనం చేయాలన్నారు. నేటి విద్యార్థులు యువకులు సెల్ ఫోన్ మోజులో పుస్తకాన్ని విస్మరిస్తున్నారు. పూర్వకాలంలో మహనీయులు తాళపత్ర గ్రంథాలు చదివి అపార విజ్ఞానాన్ని సంపాదించుకున్నారని గుర్తు చేశారు.

**పుస్తకాలు అందజేత...**
జన్కపూర్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు ధర్మపురి వెంకటేశ్వర్లు రచించిన వాసుధా శతకము పద్య కవిత్వ పుస్తకం, ఆయన ప్రోత్సహించిన 24మంది జన్కపూర్ పాఠశాల విద్యార్థులచే రచింపబడిన యంగ్ మైండ్స్ టైంలెస్ టేల్స్ ఆనే ఆంగ్ల కథలను పుస్తకాలను గ్రంథాలయ అధికారులకు అందచేశారు. వ్యాసరచన పోటీలకు న్యాయ నిర్ణీతలుగా ధర్మపురి వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్ లు వ్యవహరించారు, కవి సమ్మేళనంలో ఆసిఫాబాద్ కవులు గుర్రాల వెంకటేశ్వర్లు, ధర్మపురి వెంకటేశ్వర్లు, చిలుకూరి రాధాకృష్ణ చారి, కిల్లి వెంకటరావ్ ,ఎల్మల ప్రశాంత్, మాసాదే నాగోరావ్ ,జాడి పెంటయ్య ,మహమ్మద్, ఇషాక్ హుస్సేన్ ,తాటిపల్లి జ్యోతి భోగ స్వప్న ,వీరపనేని త్రివేణి, కవిత పఠనలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రంథాలయధికారులు ప్రవీణ, స్వర్ణలత, సదానందం, రికార్డ్ అసిస్టెంట్ సతీదేవి, సిబ్బంది సలీం, రామయ్య, గోపి, కిరణ్ కుమార్, వినేష్, శివ, రాము, పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.



### ప్రజల హృదయాల్లో నిలిచిన
## సేవా చిహ్నం ఎస్సై జి.అశోక్

**లోకేశ్వరం, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలో ప్రజల సంక్షేమం,ప్రజా రక్షణ కోసం ఎల్లప్పుడూ నిబద్ధతతో ముందంజలో ఉన్న పోలీస్ అధికారి సబ్ ఇన్స్పెక్టర్ జి అశోక్.ఆయన విధులు నిర్వహించే తీరు, ప్రజల పట్ల చూపించే మానవతా దృక్పథం,సామాజిక చైతన్యానికి చేసిన కృషి వల్ల ఇప్పుడు ఆయన పేరు ప్రజల్లో విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోంది. ప్రజా రక్షణే ఆయన ధ్యేయం.అన్న మాటలను తన ప్రతి చర్యలో ఆచరణలో పెట్టిన అధికారి ఆయన. పోలీస్ సేవను కేవలం విధిగా కాకుండా ఒక నిబద్ధతగా, ప్రజా బాధ్యతగా తీసుకోవడం ఆయన వ్యక్తిత్వంలో స్పష్టంగా కనిపిస్తుంది.లోకేశ్వరం వంటి గ్రామీణ మండలాల్లో పోలీస్ వ్యవస్థపై ప్రజల నమ్మకం పెంపొందించడంలో ఎస్ఐ జి.అశోక్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించడం, సామాన్య ప్రజలతో సత్సంబంధం నెలకొల్పడం ఆయన సేవలో ప్రధాన లక్షణం.ఎక్కడైనా విభేదాలు, వివాదాలు శాంతియుతంగా పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తారు. ప్రజల్లో ఆయన మీద ఉన్న విశ్వాసం కారణంగా చాలా సమస్యలు పెద్ద రూపం దాల్చకుండానే పరిష్కారమవుతున్నాయి. ఇలాంటి ప్రజానుకూల విధానం జీలుగుమిల్లి పోలీస్ విభాగానికి కొత్త గుర్తింపును తెచ్చింది. క్రాంతి కుమార్ విద్యార్థుల్లో సైబర్ నేరాలపై అవగాహన, పోక్సో చట్టాలపై మార్గదర్శకత్వం, శక్తి యాప్ వినియోగంపై ప్రోత్సాహం, మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం క్రమం తప్పకుండా చేస్తున్న విశేష సేవల్లో భాగం.



## అన్నం పరబ్రహ్మ స్వరూపం

**అన్నాన్ని వృధా చేయకండి**
**మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఫుడ్ బ్యాంక్ భైంసా ఆధ్వర్యంలో ఆలయంలో మిగిలిన అన్నాన్ని నిరుపేదలకు అన్నదానం**

**లోకేశ్వరం, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని లోకేశ్వర ఆలయంలో మిగిలిపోయిన అన్నం-పప్పు కూరలను సేకరించి మండలంలోని లక్ష్మీ నగర్ తాండాలో దాదాపు120 మంది నిరుపేదలకు ఫుడ్ బ్యాంక్ భైంసా చైర్మన్ యం. ఆంజనేయులు అందజేయడం జరిగింది.శుభకార్యాలలో మిగిలిపోయిన ఆహారాన్ని పడేయకుండా తమకు సంప్రదిస్తే తీసుకెళ్లి ఆకలితో అలమటించే నిరుపేదలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఉగాది శుభకా ర్యాలు మిగిలిపోయిన అన్నాన్ని పార వేయకుండా తమకు సమాచారం ఇస్తే వచ్చి తీసుకెళ్లి ఆకలితో అలమటిస్తున్న వారి ఆకలి తీరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.సుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**లోకేశ్వరం, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
భైంసా మండలం పాంగ్రీ గ్రామానికి చెందిన నర్వాడే పంచాపుల బాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావ్ పాటిల్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలి కుమారుడు రమేష్ ను కలిసి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ఆత్మస్థైర్యం కోల్పోవద్దని ట్రస్ట్ తరపున అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ముధోల్ మాజీ ఎంపీపీ సుభాష్ పాటిల్, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆటో ట్రాలీ డ్రైవర్ అదృశ్యం

**మందమర్రి, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**



పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 13న జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతికి కారణమైన ఆటో ట్రా లీ డ్రైవర్ దేవి చంద్రయ్య అదృశ్యం అయ్యాడని ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 13న పట్టణంలోని బురదగూడెం మదర్సా సమీపంలో రాంగ్ రూట్‌లో వచ్చిన ఆటో ట్రాలీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న వోలపు నర్సయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద స్థలం నుండి కొద్ది దూరంలో ఆటో ట్రాలీని వదిలిపెట్టిన డ్రైవర్ చంద్రయ్య అదే రోజు నుండి కనిపించకపోవడంతో, ఆయన కుటుంబ సభ్యులు బంధువులు, చుట్టు పక్కల ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఆచూకీ లభించ లేదు. డ్రైవర్ ఆచూకీ తెలిసిన వారు వెంటనే 8712656570 నెంబర్‌కు, లేదా పట్టణ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ మేరకు అతని బార్య దేవి భూలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# బెల్లంపల్లిలో సిర్పూర్ గురుకుల విద్యార్థుల ఆందోళన

### కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన

**మంచిర్యాల, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఐటీడీఏ ఏరియాలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఎదుట విద్యార్థులు హాస్టల్ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు అక్కడి పాఠశాల శిథిలావస్థలో ఉండడంతో 140 మంది 9, 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులను మంచిర్యాల, జగిత్యాల జిల్లాలో ఉన్నటువంటి బెల్లంపల్లి, జైపూర్, కోరుట్ల హాస్టళ్లకు తరలించారని విద్యార్థులు తెలిపారు. కాగా హాస్టల్లో తమకు కనీస సౌకర్యం కల్పించడం లేదని, భోజనం కూడా సమయానికి పెట్టడం లేదని విద్యార్థులు ఇబ్బందులకు గురై ఆందోళన బాట చేపట్టారు. ఆదివారం బెల్లంపల్లిలోని సాంఘిక సంక్షేమ హాస్టల్



ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సిర్పూర్ టి సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ శిథిలావస్థకు చేరడంతో కొంతమంది విద్యార్థులను అక్కడి నుండి మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లితో పాటు కోరుట్ల, హాస్టళ్లకు తరలించిన ట్లు తెలిపారు. హాస్టల్లో మమ్మల్ని పట్టించుకోవడం లేదని వాపోయారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కూర్చో పెట్టడం వలన కాళ్లు కాయలు కాసాయన్నారు. మా పరిస్థితి ఎవరికీ రాకూడదని గోడు వెళ్ళబోసుకున్నారు. హాస్టల్లో కనీసం భోజనం కూడా సమయానికి పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మా బాధ ఎవరికి చెప్పాలో అర్థం కాక హాస్టల్ ఎదుట బైఠాయించి నిరసన తెలుపుతున్నట్లు విద్యార్థులు పేర్కొన్నారు. ప్రతిరోజు సాయంత్రం మూడు గంటలకు భోజనం పెడుతున్నారని అన్నారు. మాకు న్యాయం చేయాలంటూ వేడుకున్నారు. సంబంధిత హాస్టల్ నిర్వాహకులు ఎవరు కూడా స్పందించడం లేదని తమను కనీసం పట్టించుకోవడం లేదని చెప్పుకొచ్చారు. ఇలాంటి దుస్థితి ఏర్పడిందని విద్యార్థులు రోడ్డుపైకి వచ్చినట్లు తెలిపారు. చుట్టాల ఇండ్లలో ఎన్ని రోజులు ఉంటారని ప్రశ్నించారు. భోజనం కూడా సరిగా పెట్టడం లేదని, మా పరిస్థితి కూడా ఇలానే ఉందని విద్యార్థులు సమస్యను విన్నవించారు. సంబంధిత అధికారులు విద్యార్థుల సమస్యను పరిష్కరించాలంటూ వేడుకున్నారు.



### విజయవంతమైన

## రన్ ఫర్ బీసీ సోషల్ జస్టిస్

**మందమర్రి, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో42% రిజర్వేషన్లు అమలు చేయాలని, జనాభా దామాషా ప్రకారం హక్కులను కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఇచ్చిన రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమం పట్టణంలో విజయవంతమైంది. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి రన్ ఫర్ జస్టిస్(పరుగు) ప్రారంభించారు. అంబేద్కర్ విగ్రహం నుండి మార్కెట్ కూడలి వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్ మాట్లాడారు. బీసీలు తమ హక్కులు, డిమాండ్ల సాధన కోసం న్యాయపోరాటం రాజకీయ పోరాటం చేయాలని అన్నారు. బీసీ ఉద్యమాన్ని అణగదొక్కాలని, మన స్వరాన్ని అణిచి వేయడానికి బీసీ వ్యతిరేకుల కుట్రలు, కుతంత్రాలను ధైర్యంగా ఎదిరించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వెంటనే బీసీ బిల్ ను పార్లమెంట్లో చర్చ పెట్టడంతో పాటు బిసి రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందు కోసం రాజ్యాంగ సవరణ చేసి 9వ, షెడ్యూల్లో చేర్చాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు అష్టాంగ ఆందోళనలు కార్యక్రమాలలో బీసీలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేరేళ్ల వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్ బాబు, ఉపాధ్యక్షులు దేవరపల్లి ప్రభాకర్, ఏదుల పురం రాజు, ఎగ్జిక్యూటివ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్ల సారంగపాణి, మడ్డి వేణుగోపాల్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు జమాల్పూర్ నర్సోజీ, మునిశెట్టి సత్యనారాయణ, పోలు సంపత్, మేడ గోని శంకర్, పోలు కుమార్, రాజలింగు, చింతల రమేష్, సిహెచ్. మహేందర్, మేడి రాజు, పట్టణ రజక సంఘం అధ్యక్షుడు రామ్ చందర్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు మోహన్ లు పాల్గొన్నారు.

### మల్లన్న గుట్టను కాపాడాలని

## ఎంపీ ఈటెలకు వినతి

**నిర్మల్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని భీమన్న గుట్టను పరిరక్షించాలని కోరుతూ ముదిరాజ్ సంఘం నాయకులు ఆదివారం ఎంపీ ఈటెల రాజేందర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ముదిరాజ్ కుటుంబాలకు జీవనో పాధి కల్పిస్తున్న భీమన్న కుట్టను కొందరు ఆక్రమించుకుంటున్నారని, కొంత మంది రాజకీయ పలుకుబడితో భీమన్న కుట్టను ఆక్రమించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వపరంగా చర్యలు తీసుకునేలా ముత్తిడి తేవాలని ముదిరాజ్ సంఘం నాయకులు ఆయనకు విన్నవించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## తరోడా వంతెన నిర్మాణానికి ఎంపీ, ఎమ్మెల్యే భూమి పూజ





**సాత్నాల, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాతో పాటు పక్కనే ఉన్న మహారాష్ట్ర ప్రజలు గత కొన్నేళ్లుగా తరోడా వంతెన వద్ద పడుతున్న రాకపోకల ఇబ్బందులు ఎట్టకేలకు తొలగనున్నాయి. ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురు చూస్తున్న నూతన బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ మేరకు ఎంపీ గోడం నగేష్ తో కలిసి ఎమ్మెల్యే పాయల్ శంకర్ 12 కోట్లతో నిర్మించే తరోడా బ్రిడ్జి నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తరోడా పాత వంతెన బీటలు వారి కూల్చివేయగ, అదే స్థానంలో పూర్తి కేంద్ర ప్రభుత్వం నిధులు రూ.12 కోట్లతో నూతన వంతెన నిర్మాణానికి భూమి పూజ చేశారన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఇన్ని సంవత్సరాలు ప్రజలు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. ఇటీవల జిల్లాలో కురిసిన అకాల భారీ వర్షాల కారణంగా వంతెన నిర్మాణ పనులు ఆలస్యంగా మొదలు పెట్టాల్సి వచ్చిందని. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించేందుకు భవిష్యత్తులో ఈ జాతీయ రహదారిని ఫోర్ లైన్ రహదారిగా మార్చేందుకు కృషి చేయను న్నట్లు తెలిపారు. ఈ నూతన వంతెన నిర్మాణ పనులు రానున్న మే మాసంలోగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. తరోడా బ్రిడ్జి నిర్మాణంతో ఇటు జిల్లా వాసులతో పాటు మహారాష్ట్ర నుంచి వచ్చే వారి కష్టాలు తీరనున్నాయి. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు గజానంద్, కరుణాకర్ రెడ్డి, విజయ్, అశోక్ రెడ్డి, సన్నీ, రాజు, అధికారులు పాల్గొన్నారు.



### ప్రజాసమస్యల

## పరిష్కారానికి జాగృతి కృషి

**ఆదిలాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జాగృతి సమరశీల పోరాటాలకు కృషి చేస్తుందని జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ అన్నారు. ఆదిలాబాద్ లో జాగృతి ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కల్వకుంట్ల కవిత సంకల్పం సామాజిక తెలంగాణ, సమస్యలు లేని సమాజం సాధనకు ప్రతి జాగృతి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో జిల్లా అధ్యక్షుడు రంగినేని శ్రీనివాస రావు, నాయకులు ఆనంద్, అసపు ప్రమోద్, కార్తీక్, శ్రీనివాస్, మౌనిక, డేవిడ్, అనిల్ పాల్గొన్నారు.

### సాంఘిక సంక్షేమ వసతిగృహ

## విద్యార్థులకు వనభోజనం

**నార్నూర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

సంస్కృతి, సంప్రదాయాలను, భారతీయ విలువలను వివరించేందుకుగాను ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహం విద్యార్థులకు వనభోజనం నిర్వహించారు. మండలం లోని గుండాయి జలపాతం సమీపంలో ఆదివారం వసతిగృహం వార్డెన్ రవి విద్యార్థులకు వన భోజనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆట,పాటలతో సరదా గా గడిపారు. అక్కడే వంటకాలు చేసి విద్యార్థులు వన భోజనాలు చేశారు. ఈ సందర్భంగా వార్డెన్ రవి మాట్లా డుతూ విద్యార్థులలో స్నేహభావంతో పాటు సరదాగా గడిపేందుకు వన భోజనం నిర్వహించామని తెలిపారు. ఆటపాటలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహు మతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది ఉన్నారు.



## సీఐటీయూ మహాసభలను విజయవంతం చేయాలి



### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి

**నార్నూర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

సీఐటీయూ రాష్ట్ర ఐదవ మహాసభలను విజయవంతం చేయాలని అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని పంచాయతీ ప్రాంగణంలో అంగన్‌వాడీ టీచర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 25, 26వ తేదీల్లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తిరుమల క్లాసిక్ గార్డెన్‌లో మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు అంగన్‌వాడీ యూనియన్ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి ఈ ఆర్ సింధు, సీఐటీయూ అఖిల భారత కోశాధికారి ఎం. సాయిబాబు, ఉపాధ్యక్షులు ఎస్ వరలక్ష్మి, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్ హాజరుకా నున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు,వివిధ రంగాల్లో పనిచేస్తున్న సీఐటీయూ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సభల్లో భవిష్యత్ కార్యచరణ ప్రణాళికపై, ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలపై చర్చ ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు సునీత, సీఐటీయూ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి బొజ్జ ఆశన్న, మొల్ల కిరణ్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్, వెంకటమ్మ, పంచశీల, పంచపూల, మల్లు, కవిత, చంచల, సంగీత, విజయ, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలి

**బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునర్ రమేష్**

**ఆసిఫాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేపట్టాలని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునర్ రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో నిర్వహించిన 'రన్ ఫర్ సోషల్ జస్టిస్' కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అజ్మీర్ శ్యామ్ నాయక్ ప్రారంభించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి జనకాపుర్ వరకు రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రమేష్ బీసీలకు అన్యాయం జరుగుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలపై సమితి



తల్లి ప్రేమ చూపించడం లేదని విమర్శించారు. రాజ్యాంగంలో తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చే అంశంపైరాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్ష బృందాన్ని ప్రధానమంత్రి వద్దకు తీసుకెళ్లి ఒత్తిడి తీసుకు రావాలన్నారు. బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేపట్టాలన్నారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు సిరికొండ సాయి కృష్ణ, బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ప్రశాంత్, ఆర్ఎంపి సంఘం నాయకుడు నారాయణ, బీసీ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## 'స్వేచ్ఛకు సంకెళ్లు' కవితా సంపుటి అందజేత

**నిర్మల్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ రూరల్ మండలం అనంతపేట్ గ్రామానికి చెందిన యువ కవి పోలీస్ భీమేష్ రచించిన 'స్వేచ్ఛకు సంకెళ్లు' కవితా సంపుటిని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆదివారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. సామాజిక అంశాలపై తెలంగాణ యాసలో రాసిన భీమేశ్ ను ఈటెల, ఏలేటి అభినందించారు.

## రేషన్ బియ్యం పట్టివేత



**వేమనపల్లి, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

మండలంలోని నాగారం నుండి మహారాష్ట్ర లోని సిరొంచకు అక్రమంగా తరలిస్తున్న 7 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని కేసునమోదు చేసినట్లు నీల్వాయి ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా నాగారం నుండి వస్తున్న వాహనంలో 7క్వింటాళ్ల రేషన్ బియ్యంతో మంచిర్యాలలోని ఎన్టీఆర్ నగర్‌కు చెందిన చింతల రమేష్ పట్టుబడ్డాడు. అనంతరం వాహనాన్ని సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసి వాహనాన్ని నీల్వాయి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మండలంలో ఎవరైనా రేషన్ బియ్యాన్ని అమ్మిన, కొనుగోలు చేసిన, అక్రమ రవాణా చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## రాష్ట్ర స్థాయి పోటీల్లో భాష్యం విద్యార్థుల సత్తా



**నిర్మల్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని భాష్యం ఉన్నత పాఠశాల 12 మంది విద్యార్థులు మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన 5వ రాష్ట్ర స్థాయి కరాటే, కుంగ్ ఫూ, తైక్వాండో పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించారు. ఈ విజయం పట్ల పాఠశాల ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రశాంత్, కరస్పాండెంట్ కౌశిక్, పాఠశాల డైరెక్టర్ ప్రియ కపిల్, తైక్వాండో గురువు శ్రీనివాస్ ఆదివారం విద్యార్థులను అభినందించారు.

## కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు

**జన్నారం, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలో 13 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదయింది. శీతల గాలుల ప్రభావంతో ఆదివారం ఉదయం ఐదు గంటలకు మండలంలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. లక్షెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్ మండలాల్లో 12 నుంచి 14 డిగ్రీలు, ఖానాపూర్ మండలాల్లో 14 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## డిజిటల్ రూపాయి అంటే తెలుసా

**ఆదిలాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసే డిజిటల్ రూపాయి అనేది ఎలక్ట్రానిక్ రూపంలో ఉండే కరెన్సీ. ఇది మనం వాడే భౌతిక నోట్లకు ప్రత్యామ్నాయంగా పనిచేస్తుంది. వాడటానికి సౌకర్యంగా, సురక్షితంగా, బ్యాంక్ హామీతో ఉండే ఈ డిజిటల్ నగదు, మామూలు డబ్బుల మాదిరిగానే పని చేస్తుంది. రిజర్వ్ బ్యాంకు చట్టం, 1934 ప్రకారం, ఇది చట్టబద్ధంగా చెల్లుబాటు అయ్యే డబ్బు.




## బుద్ధ విహార్ ప్రాంగణంలో తొలిసారిగా జాడే పరివార్ పెళ్లి



**లోకేశ్వరం, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

- బుద్ధుడు చూపిన మార్గంలో నడవాలి
- బైంసా బుద్ధావిహార్ కమిటీ సభ్యులు

భైంసా పట్టణంలోని బుద్ధ విహార్ (టెక్డి) ప్రాంగణంలో మెట్ట మొదటిసారిగా నిగ్వ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుడు, ప్రశ్నించే గొంతు జాడే లక్ష్మణ్‌తో దేగాం గ్రామానికి చెందిన పుగ్లె విద్యషిలకు ఈ నెల 13న వివాహం జరిగింది. ఈ బుద్ధ విహార్ లో మొట్ట మొదటి పెళ్లి కాగా ఈ సందర్భంగా బుద్ధ విహార్ నిర్మాణం కొరకు రూ. 10 వేలు విరాళంగా విహార్ టీం సభ్యులకు ఆదివారం అందచేశారు. దీంతో విహార్‌టీం సభ్యులు నూతన వధూవరులకు బుద్ధుడు, అంబేద్కర్, చిత్రపటాలు అందచేసి జై భీమ్ లు తెలియజేశారు. అలాగే ఈ అవకాశం కల్పించిన బుద్ధ విహార్ కమిటీ సభ్యులకు జాడే లక్ష్మణ్ కుటుంబ సభ్యులు, పుగ్లె పరివార్ కుటుంబ సభ్యులు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్ధ విహార్ కమిటీ, నూతన వధూవరుల దంపతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో మీడియా పాత్ర కీలకం



**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్**

**ఆసిఫాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

సమాజంలో మీడియా పాత్ర కీలకం అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రుప్నర్ రమేష్ అన్నారు. జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా ఆదివారం బీసీ సంఘం కార్యాలయంలో సాయంత్రం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టియుడబ్ల్యూజే -ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ స్ఫూహతో జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ అనేక సేవలు అందిస్తున్నారన్నారు. ప్రజా సమస్యలపై అనేక కథనాలు రాస్తూ సమస్యలు పరిష్కారం కోసం పాత్రికేయులు కృషి చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వైరాగాడే మారుతి పటేల్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్, ఆర్ఎంపి వైద్యుల మండల అధ్యక్షుడు పొన్నాల నారాయణ, బీసీ సంఘం ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు సిరికొండ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## వయో వృద్ధుల క్రీడా పోటీలు ప్రారంభం

**ఆదిలాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం జిల్లా కేంద్రంలోని వయో వృద్ధుల సమాఖ్య ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. క్యారమ్, చదరంగం పోటీల్లో వృద్ధులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆటలతో పాటు పాటలు, ఉపన్యాసం అంశాల్లో పోటీలు నిర్వహించారు. విజేతలకు 19న బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షుడు డా. దేవిదాస్ దేశ్‌పాండే, సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వినోద్‌పై అసత్య ఆరోపణలు మానుకోవాలి

**నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యేపై బీజేపీ నేతల ఆరోపణలు**

**తాండూర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే బీజేపీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ తాండూరు మండల అధ్యక్షుడు ఎండీ ఈసా, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ అన్నారు. తాండూరు ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తే ఓర్వలేకనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారన్నారు. కాకా కుటుంబం బెల్లంపల్లి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ప్రజలందరికీ తెలుసన్నారు. తెలంగాణలో భాజపా స్థానం ఏంటో జూబ్లిహిల్స్ ఎన్నికల్లో తేలిపోయింద న్నారు. అలాంటి వారు అధికార పార్టీపై దుష్ప్రచారం చేయడం సిగ్గు చేటన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక, ఎమ్మెల్యేపై లేనిపోని ఆరోపణలు చేయడం వారి అవివేకానికి నిదర్శనమ న్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూమయ్య, తిరుపతి, తాండూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెట్టెం విష్ణు కళ్యాణ్, బెల్లంపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంతెన శివ, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా బోనాల జాతర ఊరంతా పండగ

**తలమడుగు, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

తలమడుగు మండలంలోని కుచులాపూర్ గ్రామంలో అడెల్లి పోచ్చమ్మ ఉపాసకులు మల్లయ్య దేవుడు నిర్మించిన పోచ్చమ్మ అమ్మవారి ఆలయ 5వ వార్షికోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవంను పురస్కరించుకొని గ్రామంలో బోనాల జాతరను ఘనంగా చేపట్టారు. ఊరి పొలి మేరలో ఉన్న గ్రామ దేవతకు గ్రామ ఆడపడుచులు భక్తి శ్రద్ధలతో సామూహిక బోనాలను డప్పుచప్పుళ్ళ ,బాజా భజంత్రీ నడుమ శివసత్తుల విన్యాసాల చేస్తు బోనాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరై బోనం కుండను ఎత్తుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అమ్మ వారి ఉపాసకులు మల్లయ్య దేవుడు అకుంఠిత దీక్షతో గ్రామంలో అడెల్లి పోచ్చమ్మ అమ్మవారి ఆలయాన్ని నిర్మించి ప్రతి ఏడు రైతులు పంటలు పండించి ఇంటికి వచ్చిన సమయంలో కృతజ్ఞతతో గ్రామ దేవతకు బోనాలను సమర్పించే ఆనవాయితీ తీసుకురావడం అభినందనీయమన్నారు. అమ్మ వారి ఆశీస్సుల తో



గ్రామం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అమ్మవారి ఉపాసకులు మల్లయ్య దేవుడు మాట్లాడుతూ జీవితం మొత్తం అమ్మవారి ఆరాధనకి అంకితం చేయడం జరిగిందని గత 40 సంవత్సరాలుగా అమ్మవారిని కొలుస్తున్నానని, గ్రామస్తుల సహకారం, అమ్మ వారి కృపతో ఆలయం నిర్మాణం చేపట్టి వార్షికోత్సవాన్ని జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తోట వెంకటేష్, నాయకులు మొట్టే కిరణ్, అభిరామ్ రెడ్డి, అబ్దుల్లా గ్రామస్థులు తోట శ్రీనివాస్, జనార్ధన్, జక్కుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



### కార్మికులు సంఘటితంగా

## పోరాటాలకు సిద్ధం కావాలి

### సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

**తాండూర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

సీఐటీయూ కార్మి కులు సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు అన్నారు. తాడూరులో సీఐటీయూ ఆధ్వర్యంలో మండల మహాసభ ఆదివారం నిర్వహించారు. కార్మికులకు పని గంటల భారాన్ని తగ్గించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సుచిత్ర, శశి కళ, పరశురాం, ఎండీ ఖైరత్, పరశురాం, బాలయ్య, సుబ్బయ్య, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న పాల్గొన్నారు.

## 26న రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**ఆదిలాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

ఈ నెల 26వ తేదీన ఆదిలాబాద్ పట్టణంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రజ్ఞ రత్నజాడే అన్నారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే పాయల్ శంకర్‌ను ఆహ్వానించారు. డా.అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని చూసి అందరు గర్వపడాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

### రోడ్డు ప్రమాదంలో

## సింగరేణి ఉద్యోగి మృతి

**మందమర్రి, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**



పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి లోని అందుగులపేట జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో సింగరేణి ఉద్యోగి మృతిచెందిన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని మూడవ జోన్‌లో నివాసముండే సింగరేణి ఉద్యోగి తోట సతీష్ కుమార్(59) తన పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై మంచిర్యాలకు వెళుతుండగా వెనకాల వచ్చిన గుర్తుతెలియని కారు ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనం నడుపు తున్న సతీష్ కింద పడగా తలకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కేకే 5 గనిలో జనరల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కేంద్రం బాధ్యత వహించాలి

**ఆదిలాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

ఢిల్లీ బాంబు పేలుడు ఘటనకు కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా సమితి డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో అంతమొందించాలన్నారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు.

# ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో ఉండాలి



**లక్షెట్టిపేట, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని ఎస్సీ వెల్ఫర్ డిప్యూటీ డైరెక్టర్ చాతారజు దుర్గా ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. ఆదివారం పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆయన అకస్మికంగా పరిశీలించారు. వసతిగృహ పరిసరాలతో పాటు పలు రికార్డులను పరిశీలించారు. విధ్యార్థులతో మాట్లాడుతూ హస్టల్‌ల్లో రోజు అందిస్తున్న మెనూపై ఆరా తీసారు. అంతే కాకుండా ఆదివారం స్పెషల్ డే సందర్భంగా విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసారు.

### డిప్యూటి డైరెక్టర్ చాతరాజు దుర్గాప్రసాద్

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్యార్థులు చలి కాసం సందర్భగా జాగ్రత్తగా ఉండాలన్నారు. పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంగా శ్రద్ధగా చదువుకోవాలని వార్డెన్ విద్యార్థుల పరీక్షల సందర్భంగా ప్రత్యేకంగా ఒక రికార్డు మెంటన్ చేస్తూ వాళ్లకు పరీక్షల్లో వచ్చిన మార్కులను అందులో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూవో రాజు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



### 42 శాతం బీసీ రిజర్వేషన్

## బిల్లు ఆమోదించాలి

### రాజకీయ శక్తిగా తెలంగాణ జన సమితి

### ఎమ్మెల్సీ కోదండరాం

**మంచిర్యాల, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించి, 9వ షెడ్యూల్‌లో చేర్చాలని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరాం డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, పారదర్శక పాలన, ప్రజల కోసం నిజాయితీతో పనిచేసే ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తెలంగాణ జన సమితి నిలుస్తుందని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ బి. బాబన్న అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని సుచిత్ర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన జిల్లా ప్లీనరీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో మార్పు కోసమే తెలంగాణ జన సమితి ఏర్పాటు చేయబడిందని, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ సమానావకాశాలు లభించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం అందరం ఐక్యంగా పోరాడాలని, ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలని కోదండరాం డిమాండ్ చేశారు. ఓట్లు, నోట్లు కేంద్రంగా కాకుండా ప్రజల జీవితాలు, ప్రజల సమస్యలు కేంద్రంగా రాజకీయాలు జరగాలన్నారు. ప్లీనరీలో జిల్లా నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణ, సభ్యుల విస్తరణ, ప్రజా పోరాటాల కార్యక్రమాలపై చర్చించి పలు తీర్మా నాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం కవి అందెశ్రీకి నివాళులు అర్పించారు.

**నూతన కమిటీ ఎన్నిక...**

మంచిర్యాల జిల్లా నూతన కమిటీని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరాం ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్ రాంచందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోనెల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎండి సిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా నీరటీ రాజన్న, విద్యార్థి, యువ జన సమితి జిల్లా అధ్యక్షులుగా బచ్చలి ప్రవీణ్ కుమార్‌లను ఎన్నుకున్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ఎంపీ, ఎమ్మెల్యేలు

**ఆదిలాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**



వెనుకబడిన, మారుమూల జిల్లా అయినా ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పుడిప్పుడే ప్రజలకు ప్రభుత్వ పరంగా, ప్రైవేట్ పరంగా మెరుగైన, కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందుతున్నాయని ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్‌లు పేర్కొన్నారు. స్థానిక గరల్స్ హైస్కూల్ పక్కన డాక్టర్ కీని దిలీప్ రెడ్డి, డాక్టర్ సయుక్తా రెడ్డిల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటైన దిలీప్ రెడ్డి ప్రైవేట్ ఆస్పత్రిని (మెటర్నిటీ, లాప్రోస్కోపీ సర్జికల్) సెంటర్‌ను ఆదివారం ఎంపీ, ఎమ్మెల్యేలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇప్పుడిప్పుడే జిల్లాలో అధునాతన పద్ధతిలో వైద్య సేవలు అందించేలా ప్రైవేట్ ఆస్పత్రులు ఏర్పాటు అవుతున్నాయని, దీంతో వైద్యం కోసం ఇతర జిల్లాలకు వెళ్ళకుండానే, రవాణా చార్జీలు భారం కాకుండా జిల్లాలోని పేద ప్రజలకు వైద్యం అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ దామోదర్ రెడ్డి, డాక్టర్ దిలీప్ రెడ్డి తండ్రి రాజారెడ్డి, లోక వసంత్ రెడ్డి, విలాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘాల ప్రాముఖ్యతను చాటి చెప్పేలా మహాసభలు



**మందమర్రి, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

సింగరేణిలో కార్మికవర్గ ప్రయోజనాల కోసం చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాలలో కార్మిక సంఘాల ప్రాముఖ్యతను చాటిచెప్పేలా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మహాసభలు నిర్వహించడం జరుగుతుందని సిఐటియు బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు సాంబారు వెంకట స్వామి, అల్లి రాజేందర్ లు తెలిపారు. రామకృష్ణాపూర్ లోని యూనియన్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఏరియాలో యూనియన్ ఎదుగుదల కోసం, చేపట్టిన పోరాటాలతో, పెద్ద ఎత్తున యువ కార్మికులు యూనియన్‌లో చేరుతున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర మహా సభలు పట్టణంలో నిర్వహించేందుకు రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. మహాసభలతో కార్యకర్తలు, నాయకుల్లో ఉత్సాహం పెరుగు తుందన్నారు. సంస్థలో యూనియన్లు బలహీనంగా ఉంటే కార్మిక సమస్యలు పరిష్కారంకు నోచుకోవని కార్మికులపై మరింత పని భారం పెరుగుతుందని, కార్మిక సమస్యల పరిష్కారం కోసం అన్ని కార్మిక సంఘాలు కలిసి ఐక్యపోరాటాలు చేపట్టడం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్మిక సంఘాలను అణగదొక్కే విధంగా కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలు తీసుకు వస్తుందని, వాటిని ఎదుర్కొని ప్రభుత్వ రంగ పరిశ్రమలలో కార్మిక వర్గాన్ని కాపాడుకునేందుకు ఐక్య పోరాటాలే శరణ్యమన్నారు. ఐక్య పోరాటాలకు కేంద్ర బిందువుగా ఉండే సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రతి కార్మికుడు కృషి చేయాలన్నారు. ఈ మహాసభలలో సింగరేణి కార్మికులు ఎదు ర్కొంటున్న ప్రధానస మస్యలు, సంస్థకు రావాల్సినబకాయిలు, సంస్థ భవిష్యత్తు గురించి పలు తీర్మానాలు ఆమోదించడం జరుగుతుందన్నారు. యువ కార్మికులు యూనియన్‌లో చేరుతున్నందున వారికి ప్రాధాన్యత నిచ్చేలా బ్రాంచ్ కమిటీ నిర్మాణం జరుగుతుందని వారు తెలిపారు.



## ఎంపీ నగేష్‌ను కలిసిన బౌద్ధులు

**ఆదిలాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్‌ను ఆదివారం బౌద్ధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 26న పట్టణంలోని కైలాష్ నగర్ అశోక బుద్ధ విహార్‌లో జరిగే భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ మేరకు ఎంపీ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ప్రజ్ఞ, దయానంద్, కాంతారావు, మధు, గంగారాం, సంతోష్ పాల్గొన్నారు.

## గజ్జలమ్మ ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు



**కుంటాల, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రమైన కుంటల ఇలవేల్పు గజ్జలమ్మ ఆలయంలో ఆదివారం రోజు భక్తులు అధిక సంఖ్యలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం వేళ అమ్మవారికి అభిషేక హారతి పల్లకి సేవ కార్యక్రమాన్ని చేపట్టారు అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అంతేకాకుండా మహారాష్ట్ర నలుమూలల నుండి కాకుండా తదితర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తొలగించి మొక్కులు చెల్లించుకున్నారు.ముత్యాలమ్మ మహాలక్ష్మి ఆలయంలో సైతం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు పెద్దమ్మతల్లి ఆలయంలో బోనాలను సమర్పించి అమ్మవారికి చెల్లించుకున్నారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి.

## నేడు బుగ్గ రాజరాజేశ్వర స్వామికి నాగాభరణం అలంకరణ



**బెల్లంపల్లి, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

చివరి శ్రావణ సోమవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోగల బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి మెరుగు గణేష్ స్రవంతి దంపతులు తమ కుటుంబ సభ్యుల తరఫున రూ 1,21,615 విలువగల వెండి నాగాభరణం, నామాలను ప్రధానం చేస్తున్నారు. 723 గ్రాముల వెండి నాగాభరణం, 30 గ్రాముల వెండి నామాలను కుటుంబ సభ్యులు మెరుగు శశింద్ర, మోక్షిత్, మెరుగు రాజేశం, విజయలక్ష్మి, మెరుగు రాజు యమున, దీప్షిక, శాన్వి, మెరుగు శ్రీనివాస్ భవాని, అనూష్ మై, స్ఫూర్తినిలతో కలిసి అర్చకులు సతీష్ శర్మ, ఎండోమెంట్ అధికారులకు అందించనున్నారు.

## జీతాల కోసం ఎదురు చూపులు

### ఐదు నెలలుగా అందని వేతనాలు..
### తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని సీఆర్టీల ఆవేదన



**ఆసిఫాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

సమగ్ర గిరిజన సంక్షేమ శాఖ (ఐటీడీఏ) పరిధిలోని ఆశ్రమ, ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సీఆర్టీల (కాంట్రాక్ట్ రెగ్యులర్ టీచర్స్)కు సకాలంలో వేతనాలు అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఐదు నెలలుగా వేతనాలు అందక పస్తులుంటున్నామని ఆందోళనకు గురవుతున్నారు. కుటుంబ పోషణ బారమవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐటీడీఏ అధికారులు స్పందించి వేతనాలు మంజూరు చేయాలని వేడుకుంటున్నారు. ఐటీడీఏ పరిధిలోని ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 130 గిరిజన సంక్షేమ పాఠశాలలు ఉన్నాయి. అందులో 1,228 మంది సీఆర్టీలుగా పనిచేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో 489, కుమ్రం భీం (అసిఫాబాద్) జిల్లాలో436, నిర్మల్ జిల్లాలో 165, మంచిర్యాల జిల్లాలో 138 మంది సీఆర్టీలు ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్నారు. పాఠశాలలు ప్రారంభమై ఏడు నెలలు కాగా రెండు నెలల వేతనం మాత్రమే మంజూరు చేశారని సీఆర్టీలు ఆరోపించారు. మరో ఐదు నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని వాపోయారు. దీంతో సీఆర్టీలకు ఆర్థికంగా ఇబ్బంది తప్పడం లేదని పేర్కొన్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పనిచేస్తున్న తమకు కనీసం వేతనాలు విడుదల చేయడంలో జాప్యం చేస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. ఇచ్చే అరకొర వేతనమే సకాలంలో అందించడం లేదని ఆరోపించారు. నిత్యం ద్విచక్ర వాహనాలపై కొందరు, బస్సులు, ఆటోల్లో మరికొందరు, స్థానికంగా కొందరు ఉంటూ రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పని చేస్తున్నారు. నెల నెల వేతనాలు రాక కనీసం ఇంటి అద్దె, కిరాణా సామాగ్రి, నిత్యవసర సరుకులు కొనుగోలు కోసం అప్పులు చేయాల్సి వస్తుందని సీఆర్టీలు వాపోయారు. తమకు అప్పులు కూడా ఇవ్వని దుస్థితి నెలకొందని వెల్లడించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## కార్మికుల సమస్యల కోసం అలుపెరగని పోరాటం




**ఆదిలాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

కార్మికుల సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం చేస్తామని ఏఐటీయూసీ అను బంధం యూనియన్ నాయకులు ఆదివారం తెలిపారు. రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసు పత్రి బ్రాంచ్ అధ్యక్షుడిగాశివన్నను ప్రధాన కార్యదర్శిగా దిలీప్‌ను నియమిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి సిర్ర దేవేందర్ వెల్లడించారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు నల్ల శివన్న, ప్రధాన కార్యదర్శి పెందూర్ దిలీప్ కృతజ్ఞతలు తెలిపారు. కార్మికులకు సమానపనికి సమాన వేతనం చెల్లించాలని వారు కోరారు.

## డ్రెయిన్ స్లాబ్‌కు బుంగ అవస్థలు పడుతున్న వాహనదారులు



**ఉట్నూర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలో సీసీ రోడ్లు గుంతలమయంగా మారాయి. ప్రజలు, వాహనదారులు అవస్థలు పడుతున్నారు. వాహనదారులు నడుంనొప్పి వస్తుందని, వాహనాలు మరమ్మతులకు వస్తున్నాయని పేర్కొంటున్నారు. గంగన్నపేట్ గ్రామంలో గతేడాది కాలంగా డ్రెయిన్‌పై నిర్మించిన స్లాబ్‌కు బుంగ పడిందని పంచాయతీ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద గల డ్రెయిన్‌పై నిర్మించిన స్లాబ్‌పై గుంత పడి రెండేళ్లు కావస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదు. దాని పక్కనే ఇనుప చువ్వలు పైకి తేలాయి. ఈ రోడ్డు మార్గం గుండా రోజు వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రమాదం జరిగితే గాని మేల్కొనరా అని ప్రజలు మండిపడుతున్నారు. ఈ విషయమై డీఎల్‌పీవో ప్రభాకర్‌ను సంప్రదించగా.. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉట్నూర్‌లోని శివాజీ చౌక్ వద్ద గల డ్రెయిన్ స్లాబ్‌పై పడ్డ బుంగ పడి ఇనుపచువ్వలు బయటికి తేలాయి. యేడాది కావస్తున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీనికి దగ్గరలో పాఠశాల ఉండడంతో విద్యార్థులు, ప్రజల రద్దీ అధికంగా ఉంటుంది. వాహనాలు కూడా అధికంగా తిరుగుతాయి. ప్రమాదాలు జరిగినప్పుడే హడావుడి చేస్తారు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మత్తు చేయాలని కోరుతున్నారు.



## బోథ్ ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర మెడికల్ అధికారి

**బోథ్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

బోథ్ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని బోథ్‌కు చెందిన తెలంగాణ రాష్ట్ర మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డా.రుక్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు. భవన నిర్మాణ బిల్లులు విడుదల కాకపోవడంతో పనులు ఆగిపోయాయని సూపరింటెండెంట్ డా.రవికుమార్ తెలిపారు. నిధులు విడుదల అయ్యేలా చూస్తానన్నారు.

## ఎమ్మెల్యే వినోద్‌ను విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు



**నెన్నెల, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**


బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ను విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని నెన్నెల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గట్టు మల్లేష్ హెచ్చరించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. బీజేపీ నాయకుడు ఏమాజీకి ఎమ్మెల్యే వినోద్‌ను విమర్శించే అర్హత లేదన్నారు. ఏమాజీలాయర్ అని చెప్పి అక్రమ వసూళ్లు చేశాడో తమ వద్ద చిట్టా ఉందన్నారు. ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు.

## ఆలయ పున: ప్రతిష్టలో ఎమ్మెల్యే ఏలేటి

**దిలావర్‌పూర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

దిలావర్‌పూర్ మండలం సిర్గాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ముత్యాల పోచమ్మ ఆలయాన్ని ఆదివారం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చందు నాయకులు పాల్గొన్నారు.





# చికిరి చికిరి రికార్డ్ బ్రేకింగ్ యూట్యూబ్ వ్యూస్..


రామ్ చరణ్ , జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో నటించిన బుచ్చి బాబు సానా దర్శకత్వంలోని పెద్ది సినిమా పాటలతో ఇప్పటికే దుమారం సృష్టిస్తోంది. ఎ. ఆర్. రెహమాన్ సంగీతంలో రూపొందిన 'చికిరి చికిరి' పా, రామ్ చరణ్ డ్యాన్స్ మూవ్స్ తోనే సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.యూట్యూబ్‌లో ఇప్పటికే 75 మిలియన్ల వ్యూస్ క్రాస్ చేసిన ఈ పాటకి, 51 మిలియన్లు తెలుగు వెర్షన్‌కి మాత్రమే రావడం సెన్సేషన్ సృష్టిస్తోంది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్స్ లో అభిమానులు హుక్ స్టెప్ ను రీక్రియేట్ చేస్తూ దాని పాపులారిటీని మరింత పెంచుతున్నారు. ఈ వేగం కొనసాగితే, త్వరలోనే పాట 100 మిలియన్ వ్యూస్ కి చేరేలా ఉంది.సినిమాలో రామ్ చరణ్ తో పాటు జాన్వీ కపూర్, శివ రాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ, సత్య ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. వృద్ధి సినిమాస్ ఈ పాన్-ఇండియన్ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తోంది, రాబోయే రోజుల్లో కొత్త ప్రమోషనల్ కంటెంట్ ప్రకటించనున్నారు. సినిమా మార్చ్ 27, 2026 న విడుదలకు సిద్ధంగా ఉంది.పాట లిరిస్ట్ బలాజీ మాట్లాడుతూ, చిన్నతనం నుండి సాహిత్యంపై ఆసక్తి పెంచుకున్న తన ప్రస్థానం, తెలుగు సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన విధానం గురించి చెప్పాడు. విజయనగరం జిల్లా, తెర్లం టౌన్‌కు చెందిన బలాజీ, తెలుగు కవిత్వంలో చిన్నతనం నుండి ఆసక్తి చూపించాడు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, గుంటూరు, సికింద్రాబాద్, తరువాత విశాఖపట్నంలో ఉద్యోగం చేసాడు. 2007లో హైదరాబాద్ కు వచ్చిన తర్వాత సినిమాల్లో అవకాశాలు వచ్చాయి.

# 'వారణాసి'.. లోగోలోనే కథా నేపథ్యం!



మహేశ్ బాబు రాజమౌళి కాంబినేషన్‌లో మూవీ రానుందనే సంగతి తెలిసిన క్షణం నుంచే సినీ అభిమానుల్లో అంచనాలు పెరిగాయి. మహేశ్‌ను జక్కన్న ఎలా చూపిస్తారు? కథా నేపథ్యమేంటి? టైటిల్ ఏం పెడతారు?.. ఇలాంటి ఎన్నో ప్రశ్నలకు శనివారం సమాధానాలొచ్చేశాయి. రామోజీ ఫిల్మ్ సిటీ లో నిర్వహించిన భారీ ఈవెంట్‌లో తమ సినిమాకి 'వారణాసి' పేరు పెట్టామని తెలియజేస్తూ విడుదల చేసిన గ్లింప్స్ వావ్ అనిపించింది. అందులో ఎన్నో కాన్సెప్టులు ఉండటంతో.. అసలు ఈ సినిమా ఎన్ని జానర్లలో తెరకెక్కుతోందంటూ మళ్లీ చర్చ మొదలైంది. టైటిల్ లోగోలోనే ఎన్నో విషయాలు దాగున్నాయి. మీరు గమనించారా..? వారణాసిలోగోలో V నుంచి A వరకు లెటర్స్‌ను కవర్ చేసిన కర్వ్‌డ్ లైన్ విల్లులా, మధ్యలోని Aను రాజమౌళి పేరులోని '�o'ని కలిపే లైన్ బాణంలా కనిపిస్తున్నాయి. ఈ సినిమాలో రామాయణంలోని ఓ ఘట్టాన్ని చూపిస్తున్నానని, కొన్ని సన్నివేశాల్లో మహేశ్.. రాముడిగా కనిపిస్తారని రాజమౌళి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ రెండు లైన్లు.. రామాయణానికి సింబాలిక్ అనుకోవచ్చు. అలాగే ఫస్ట్ A, లాస్ట్ Aపై ఎగురుతున్న జెండాలనూ గమనించొచ్చు. వారణాసి, అయోధ్య దేవాలయాలపై ఎగిరే జెండాలను అవి గుర్తుకుతెచ్చేలా ఉన్నాయి. బాణం లాంటి లైన్..గ్రహశకలం దూసుకొస్తున్నట్టుగా ఉంది. దీన్ని బట్టి.. ఈ కథలో సైన్స్‌ఫిక్షన్ కాన్సెప్టు కూడా మిళితమైనట్లు అర్థం చేసుకోవచ్చు.విల్లు, బాణాన్ని తలపించే లైన్లను గడియారంలా భావించొచ్చు. టైమ్ ట్రావెల్‌ను అది సూచిస్తుంది. ఇలా దాదాపు కథా నేపథ్యాన్ని లోగోలోనే చెప్పే ప్రయత్నం చేశారు. గ్లింప్స్ రాకముందు ఈ మూవీ జానర్‌ను ఒక్కొక్కరు ఒక్కోలా ఊహించుకుంటే.. ఇప్పుడు మాత్రం 'టైమ్ ట్రావెల్ సైన్స్ ఫిక్షన్ మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచర్ ఫిల్మ్'గా దీనిని అభివర్ణిస్తున్నారు.ఇందులో మహేశ్.. రుద్ర పాత్రలో నటిస్తున్నారు. విలన్ పాత్ర కుంభగా పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు. ప్రియాంకా చోప్రా.. మందాకినిగా సందడి చేయనున్నారు. ఇప్పటికే విడుదలైన వీరి లుక్స్‌కూ విశేష స్పందన దక్కింది. 2027 వేసవి లో సినిమాని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# రవితేజతో ఆ డైరెక్టర్ ప్రయోగం చేస్తున్నాడా?



మాస్ మహారాజ రవితేజ నుంచి రీసెంట్ గా మాస్ జాతర అనే సినిమా రాగా ఆ సినిమా డిజాస్టర్ గా నిలిచిన సంగతి తెలిసిందే. మూవీలో మాస్ కంటెంట్ ఉన్నప్పటికీ రొటీన్ స్టోరీ అవడంతో ఆడియన్స్ మాస్ జాతరను చూడ్డానికి ఆసక్తి చూపించలేదు. అయితే సక్సెస్ ఫెయిల్యూర్లతో సంబంధం లేకుండా రవితేజ వరుస పెట్టి సినిమాలు చేసుకుంటూ వెళ్తారనే సంగతి తెలిసిందే.మాస్ జాతర సెట్స్ పై ఉన్నప్పుడే కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఓ సినిమాను అనౌన్స్ చేసి దాన్ని సెట్స్‌పైకి తీసుకెళ్లిన రవితేజ, ఆ సినిమాను సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి రెడీ అవుతున్నారు. భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే టైటిల్ తో ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ప్రేక్షకుల ముందుకు రానున్న మాస్ మహారాజా ఈసారి ఎలాగైనా హిట్ కొట్టాలని మంచి కసితో ఉన్నారు. కాగా రవితేజ ఈ మూవీ తర్వాత మరో సినిమాను లైన్ లో పెట్టినట్టు తెలుస్తోంది.భర్త మహాశయులకు విజ్ఞప్తి తర్వాత రవితేజ నెక్స్ మూవీని శివ నిర్వాణతో చేయనున్నారని తెలుస్తోంది. రీసెంట్ గా శివ నిర్వాణ చెప్పిన క్రైమ్ థ్రిల్లర్ స్టోరీ మాస్ మహారాజాకు బాగా నచ్చిందని, అందుకే వెంటనే ఆ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రాజెక్టుపై తాజాగా ఓ అప్డేట్ వినిపిస్తోంది. ఇప్పటికే స్క్రిప్ట్ లాకైపోయిందని, నవంబర్ ఎండింగ్ నుంచి ఈ సినిమా షూటింగ్ మొదలవనుందని అంటున్నారు.అయితే శివ నిర్వాణకు క్లాసిక్ కథల డైరెక్టర్ గా ఓ స్పెషల్ ఇమేజ్ ఉంది. నిన్ను కోరి, మజిలీ, ఖుషి లాంటి లవ్ స్టోరీలతో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ను క్రియేట్ చేసుకున్న శివ నిర్వాణ గతంలో నానితో టక్ జగదీష్ మూవీతో డిఫరెంట్ గా ట్రై చేసినా ఫలితం లేకపోయింది. అలాంటి శివ నిర్వాణ ఇప్పటివరకు టచ్ చేయని క్రైమ్ థ్రిల్లర్ తో రవితేజతో ప్రయోగం చేయబోతున్నారు. మరి ఈ ప్రయత్నమైనా శివ నిర్వాణకు కలిసొచ్చి, రవితేజకు సక్సెస్ ను అందిస్తుందేమో చూడాలి.

# '3డి' లో 'అఖండ 2' !



నటసింహం బాలయ్య – బోయపాటి శ్రీను కాంబినేషన్లో వచ్చిన 'అఖండ' చిత్రం అద్భుత విజయాన్ని సాధించింది. దీంతో, 'అఖండ 2 – తాండవం' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రపంచవ్యాప్తంగా భారీ విడుదలకు రెడీ అవుతున్న ఈ చిత్రం మొదటి సింగిల్ ఇటీవల పూణేలో జరిగిన ఒక కార్యక్రమంలో రిలీజ్ అయింది. ఐతే, తాజాగా ఈ చిత్రం 3డి ఫార్మాట్‌లో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. నిజంగా ఇది ప్రేక్షకులకు అద్భుతమైన అనుభవాన్ని ఇస్తుంది. ఐతే, ఇది ఒక సాహసోపేతమైన నిర్ణయమే. మరి ఈ నిర్ణయం ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి. ఈ సినిమాలో సంయుక్త కథానాయికగా కనిపించనున్నారు. ఆది పినిశెట్టి విలన్ పాత్రను పోషిస్తున్నారు. తమన్ స్వరాలు అందిస్తోన్న ఈ సినిమా ఈ ఏడాది డిసెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. అన్నట్టు ఇప్పటికే, విడుదలైన ఈ సినిమా టీజర్ ట్రెండ్ సృష్టించిన విషయం తెలిసిందే. అఖండ 2 – తాండవం' పై రెట్టింపు అంచనాలు ఉన్నాయి. కాగా ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# ఆంధ్రాకింగ్ అమ్మడికి సక్సెస్ రుచి చూపిస్తాడా?



భాగ్యశ్రీ బోర్సే. అందానికి అందం, టాలెంట్ కు టాలెంట్ ఉన్న నటి. ఇటీవల తెలుగు చిత్ర పరిశ్రమకు ఎంటరైన అందమైన భామల్లో భాగ్యశ్రీ బోర్సే కూడా ఒకరు. గతేడాది రవితేజ హీరోగా వచ్చిన మిస్టర్ బచ్చన్ మూవీతో భాగ్యశ్రీ టాలీవుడ్ లోకి హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఎన్నో అంచనాలతో రిలీజైన ఈ సినిమా భాగ్యశ్రీ బోర్సే కి నిరాశనే మిగిల్చింది.మిస్టర్ బచ్చన్ సినిమా బాక్సాఫీస్ వద్ద కనీసం యావరేజ్ గా కూడా కాకుండా డిజాస్టర్ గా మిగిలింది. అయినప్పటికీ ఆ సినిమాలో భాగ్యశ్రీ నటనకు, డ్యాన్సులకు మంచి పేరే వచ్చింది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ హీరోగా కింగ్‌డమ్ మూవీలో నటించింది. కింగ్‌డమ్ సినిమా అయినా తనకు మంచి సక్సెస్ ను ఇస్తుందనుకుంటే ఆ సినిమా కూడా ఫ్లాపుగా నిలవడంతో మరోసారి అమ్మడి ఆశలపై నీళ్లు చల్లినట్టైంది.కెరీర్లో వరుసగా రెండు ఫ్లాపులు పడటంతో భాగ్యశ్రీ కెరీర్ ఆ తర్వాతి సినిమాల ఫలితాలపై ఆధారపడింది. కింగ్‌డమ్ తర్వాత అమ్మడు కాంత, ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాల్లో నటించగా, ఈ రెండు సినిమాలూ ఒకే నెలలో రెండు వారాల గ్యాప్ తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. వాటిలో తాజాగా కాంత సినిమా రిలీజైంది. కాంత సినిమా రిలీజ్ కు ముందు అమ్మడు ఈ సినిమాపై భారీ ఆశలు పెట్టుకుంది.కానీ ఎవరూ కాంత మూవీకి అనూహ్య స్పందన రావడంతో కాంతకు బాక్సాఫీస్ ట్రెండ్స్ కూడా ఏమంత ఆశాజనకంగా కనిపించడం లేదు. కాంత మూవీకి ఆడియన్స్ నుంచి మిక్స్డ్ రెస్పాన్స్ వస్తున్నప్పటికీ, ఈ మూవీలో అమ్మడి యాక్టింగ్ కు మాత్రం మంచి ప్రశంసలే వస్తున్నాయి. కొన్ని సీన్స్ లో భాగ్యశ్రీ తన యాక్టింగ్ తో దుల్కర్ సల్మాన్ ను కూడా డామినేట్ చేసిందని ఓ వర్గం ఆడియన్స్ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ అమ్మడిని ప్రశంసిస్తున్నారు. అయితే యాక్టింగ్ పరంగా భాగ్యశ్రీ మొదటి సినిమా నుంచే మంచి మార్కులే వేయించుకుంటుంది. కానీ ఇప్పటివరకు అమ్మడికి సరైన కథ పడకపోవడంతో భాగ్యశ్రీ ఇప్పటికీ సక్సెస్ రుచి చూడలేకపోయింది. దీంతో ఇప్పుడు భాగ్యశ్రీ ఆశలన్నీ రామ్ పోతినేనితో చేసిన ఆంధ్రా కింగ్ తాలూకా పైనే ఉన్నాయి. కనీసం ఈ సినిమాకు అయినా మంచి టాక్ తెచ్చుకుని తనకు సక్సెస్ ను రుచి చూపిస్తుందని అమ్మడు ఎంతో ఆశగా ఉంది. నవంబర్ 28న రిలీజ్ కానున్న ఆంధ్రా కింగ్ తాలూకా సక్సెస్ అటు హీరో కు కూడా ఎంతో కీలకం అనే విషయం తెలిసిందే.

# కంకాలమ్మ జాతరకు పోటెత్తిన భక్తజనం

- ఇతర రాష్ట్రాల నుంచి రాక
- జనసంద్రమైన కౌటాల
- పట్టువస్త్రాలు సమర్పించిన టీటీడీ
- అమ్మవారిని దర్శించుకుంచున్న కలెక్టర్ దంపతులు









**కౌటాల, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని కంకాలమ్మగుట్టపై నిర్వహించిన కంకాలమ్మ జాతరలో భక్తజనం పొటెత్తారు. దీంతో కౌటాల మండల కేంద్రమంతా జనసంద్రమైంది. ఎటుచూసినా భక్తులు అమ్మవారి దర్శనం కోసం కంకలమ్మ గుట్ట వైపే చేరుకోవడం కనిపించింది. ఎంతో పురాతమైన చరిత్ర కలిగిన ఈ ఆలయంలో 24 సంవత్సరాలుగా మహాజాతర నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించిన జాతర మహొత్సవానికి భక్తులు భారీ ఎత్తన తరలివచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు దీపారాధనతో మొదలైన జాతర ప్రముఖులు, స్వామిలతో పోటెత్తింది. ఆలయ కమిటీ చైర్మన్ సుల్వకనయ్య, కళ్యాణిల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. జాతరలో పాల్గొన్న భక్తులు తిరుమల తిరుపతి నుంచి వచ్చిన అక్షింతలు, పసుపు కుంకుమ, కంకణాలు పంపిణీ చేశారు. వేల సంఖ్యలో వచ్చిన భక్తుల కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**వేల సంఖ్యలో తరలివచ్చిన భక్తులు..**

కేవలం తెలంగాణ నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలిరావడంతో జాతర సందడిగా మారింది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గుట్టలపై అమ్మవారికి నైవేద్యం వండి సమర్పించారు.

**అలరించిన శివసత్తుల పూనకాలు..**

కంకలమ్మ జాతర ప్రత్యేకత శివసత్తులు పూనకాలు చూరపులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గుట్టపైకి వచ్చే ప్రముఖులను పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శివసత్తులు మండల కేంద్రంలోని ప్రధాన వీధులగుండా భాజాభజంత్రీలతో నృత్యాలు చేస్తూ బోనాలు సమర్పించారు.

**పట్టువస్త్రాలు సమర్పించిన టీటీడీ..**

జాతర సందర్భంగా కంకలమ్మ అమ్మవారికి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి రామనాథంతో పాటు ఉమ్మడి జిల్లా టీటీడీ ప్రచారక్ గుల్లపల్లి సత్యనారాయణ, సభ్యులు చంద్రశేఖర్, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, తహసీల్దార్ ప్రమోద్‌కుమార్ దంపతులు తదితరులు పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**అమ్మవారిని దర్శించుకున్న కలెక్టర్, సబ్ కలెక్టర్..**

కంకలమ్మ జాతరను పురస్కరించుకుని కుమరం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే కుటుంబ సభ్యులతో తరలివచ్చి పూజలు నిర్వహించారు. అలాగే కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా అమ్మవారికి పూజలు నిర్వహించారు.

**పకడ్బందీ బందోబస్తు..**

అశేష జనవాహిని తరలివచ్చిన జాతర కోసం పోలీసుశాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ డీఎస్పీ వహిదుద్దీన్ ఆధ్వర్యంలో కౌటాల సీఐ సంతోష్, ఎస్సైలు చంద్రశేఖర్‌తో పాటు సిర్పూర్(టి), చింతలమానేపల్లి, బెజ్జూరు, పెంచికల్‌పేట, దహెగాం, కాగజ్‌నగర్ రూరల్ ఎస్సైలతో పాటు 200 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# హిందూ సమాజ సంఘటితమే దేశ అభ్యున్నతికి మార్గం

**ఆర్ఎస్ఎస్ సహ ప్రాంత ప్రచార కల్పగురి ప్రభు**



**ఆసిఫాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

హిందూ సమాజాన్ని సంఘటితంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందని సహ ప్రాంత ప్రచారక్ కల్పగురి ప్రభుకుమార్ అన్నారు. ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని సాయిబాబా ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజసేవ, ఐక్యత, సహాయక భావన వంటి అంశాలను ప్రధానంగా ఉంచుకుని రాష్ట్రీయ స్వయం సేవక సంఘం శతాబ్ది దిశగా చేపడుతున్న కార్యక్ర మాలపై వివరించారు. సమాజంలోని ఆర్థిక, విద్యా, వైద్య, వంటి పలురంగాల్లో సేవలను అందిస్తూ ఆర్ఎస్ఎస్ నిరంతర కృషి చేస్తోందని పేర్కొన్నారు. స్వార్థా న్ని వదిలి ధర్మం, సమాజ రక్షణ కోసం పనిచేయడం ప్రతీ హిందువు ధర్మమని చెప్పారు. దేశంలో కొన్ని ప్రాంతాల్లో హిం దువులపై హింసాత్మక చర్యలు జరుగుతున్నాయని, హిందువు లను విడదీసే ప్రయత్నాలు, మత మార్పిడి చర్యలు, యువ తను వ్యసనాలకు దారి తీసే కుట్రలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలు, విద్యాసంస్థల్లో హిందూ సంస్కృతిని దూరం చేసేందేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఎదు ర్కొనేందుకు సమాజం ఏకమై పనిచేయాలని పిలుపు నిచ్చారు. హిందువుల జనాభా తగ్గుతున్న నేపథ్యంలో సమాజ రక్షణ కోసం భవిష్యత్ తరాలను బలపరిచే దిశగా ప్రతీ కుటుంబం బాధ్యత వహించాలని సూ చించారు. ధర్మానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచా రాన్ని ఖండించాలని సమాజ బలోపేతం కోసం అందరు కలిసి ముందుకు రావాలన్నారు. డిసెంబరులో జరుగున్న విరాట్ హిందూ సమ్మేళనం కోసం ప్రజలు పెద్దఎత్తున పాల్గొని సంఘటిత శక్తిని ప్రదర్శించాలని కోరారు. వచ్చే 25 సంవత్సరాల్లో భారత్‌ను విశ్వగురు స్థానంలో నిలపడం లక్ష్యంగా సంఘం పని చేస్తోందని, ప్రతి గ్రామంలో ఒక గంట అయిన శాఖ కార్యకలాపాలకు సమాయాన్ని కేటాయించాలని సూచించారు. అంతకు ముందు జైన్ మందిర్ నుంచి కుమరం భీం చౌక్ మీదుగా సాయిబాబా ఆలయం వరకు పదసంచాలన్ నిర్వహించారు. కార్యక్రమంలో గౌతం చంద్ జైన్, కరీంనగర్ విభాగ్ సహ కార్యవాహ మాదవరపు రంగ్స్వామి, మంచిర్యాల జిల్లా కార్యవాహ కృష్ణభాస్కర్, డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, అరిగెల నాగేశ్వర్‌రావు, అరిగెల మల్లికార్జున్, బోనగిరి సతీష్ బాబు, జనగామ ఖండ కార్యవాహ కోటేశ్వర్‌రావు, డాక్టర్ వెంకటేష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# నిజమైన దేశభక్తులు కమ్యూనిస్టులే

**వందేళ్ల ఉత్సవాలను విజయవంతం చేయండి**

**సీపీఐ జాతీయ నాయకుడు చాడ వెంకట్ రెడ్డి**

**శ్రీరాంపూర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

నిజమైన దేశభక్తులు కమ్యూనిస్టులేనని సీపీఐ జాతీయ నాయకుడు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. కుమ్రంభీం-ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్‌లో ప్రారంభమైన బస్ జాత ఆదివారం సాయంత్రం శ్రీరాంపూర్ బస్టాండ్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొద్ది మంది ఆస్తులు కూడబెట్టుకునేదుకు నరేంద్ర మోదీ సహకరిస్తున్నారని అన్నారు. ఆయన ప్రజలపక్షం కాదని, సంపన్నుల పక్షమని ఆరోపించారు. అధి కారం లేకపోయినా ప్రజల కోసం పనిచేసేది తమ పార్టీ కార్యకర్తలే నన్నారు. వందేళ్లుగా ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా సీపీఐ నిలదొక్కు కుందన్నారు. అధికారం లేకపోతే నిలకడగా నిలబడలేని పార్టీలు ఉ న్న ఈరోజుల్లో తాము ఏనాడు అధికారం కోసం వెంపర్లాడలేదని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలకు పి.నర్సయ్య ఎన్నో సేవలందించారని కొనియాడారు. సీపీఐ వందేళ్ల ఉత్సవాల బహిరంగ సభ డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో జరుగనుందని, అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్, ప్రజానాట్య మండలి సభ్యుడు పల్లె నరసింహా, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంత రెడ్డి, మేకల దాసు, జోగుల మల్లయ్య, కారుకూరి నగేష్, లింగం రవి, బాజీసైదా, మిరియాల రాజేశ్వర్ రా వు, పూజారి రామన్న, కొత్తపల్లి మహేష్ పాల్గొన్నారు.

# రేండ్లగూడ శ్రీ సీతారామ ఆలయంలో చోరీ



**జన్నారం, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామంలోనీ శ్రీ సీతారామ దేవాలయంలో ఆదివారం తెల్లవారుజామున దొంగతనం జరిగింది. ఉదయం సుమారు 3 గంటల సమయంలో గుర్తు తెలియని దొంగలు ఆలయంలోకి ప్రవేశించి హుండీని పగలగొట్టి 20 వేల నగదును ఎత్తుకెళ్లి నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం ఆలయాన్ని తెరిచే సమయంలో హుండీ పగలగొట్టి ఉండటం గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో జన్నారం ఎస్సై గొల్లపెల్లి అమానుష సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

# జీవితంపై విరక్తితో యువకుడి ఆత్మహత్య

**మంచిర్యాల, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాలలోని సూర్య నగర్‌కు చెందిన చింతపండు ప్రశాంత్ అనే యువకుడు జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై వెంకన్నగౌడ్ వివరాల ప్రకారం.. మద్యానికి బానిసైన మృతుడు శనివారం రాత్రి భోజనం చేసి ఇంట్లోనే పడుకున్నాడు. తెల్లవారే సరికి హాల్లో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. ఈ మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



■ పంటను విక్రయించేందుకు రైతులకు తప్పని తిప్పలు ■ రూ. 5వేల నుంచి 7వేల మధ్యనే క్వింటా విక్రయాలు
■ వ్యాపారులు, సీసీఐ నిబంధనలతో భారీగా నష్టపోతున్న అన్నదాతలు ■ కపాస్ కిసాన్ యాప్‌తో తప్పని ఇబ్బందులు
■ నేటి నుంచి కొనుగోలు నిలిపివేసిన వ్యాపారులు, మిల్లుల యజమానులు ■ నిబంధనలు సడలించాలని బంద్ ప్రకటించిన ట్రేడర్స్
■ సీసీఐత ఆంక్షలే కారణమంటున్న జిన్నింగ్‌త మిల్లుల యజమానులు ■ ఆందోళన వ్యక్తం చేస్తున్న పత్తి రైతులు

# తెల్ల బోయిన బంగారం..!

## పత్తికి దక్కని మద్దతు ధర



ఈ ఏడాది పత్తి రైతులకు కష్టాలు తప్పడం లేదు. ఎన్నో అవస్తలు పడి పత్తిని పండిస్తే అమ్మేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారుల నిర్ణయాలు, సీసీఐ నిబంధనలు రైతుకు కష్టాలు తెచ్చిపెడుతున్నాయి. పంటను అమ్మేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పత్తిని కొనుగోలు చేయాల్సిన సీసీఐ నిబంధనల పేరు మీద ఆంక్షలు విధిస్తుం డటంతో దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు 4,992 మంది రైతుల నుంచి 83,600 క్వింటాళ్లు పత్తిని కొనుగోలు చేశారు. ఇందులో సీసీఐ 56,700 క్వింటాళ్లు కొనుగోలు చేయగా 3,344 మంది విక్రయించారు. 1648 మంది రైతులు ప్రైవేట్ వ్యాపారులకు పత్తిని విక్రయించారు. 26,900 క్వింటాళ్ల పత్తిని ప్రైవేటు వ్యాపారులు రైతుల వద్ద నుంచి కొనుగోలు చేశారు. సీసీఐ నామమాత్రంగానే కొనుగోలు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం పత్తికి 8,110 రూపాయలు ధర నిర్ణయించగా రైతు లు మాత్రం 5 వేల నుంచి 7వేల మధ్యనే క్వింటా అమ్మకాలు చేస్తున్నారు. కాగా సీసీఐ విధించిన నిబంధనలను వ్యతిరేకిస్తూ జిన్నింగ్ యాజమాన్యాలు నేటి నుంచి నివరధిక బంద్ పాటిస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో సీసీఐతో పాటు ప్రైవేట్ కొనుగోళ్లు పూర్తిగా స్తంభించనున్నాయి.

-ఆదిలాబాద్ ప్రతినిధి, ప్రభాత సమాచారం

ఈ ఏడాది పత్తి రైతులకు కష్టాలు తప్పడం లేదు. ఎన్నో అవస్తలు పడి పత్తిని పండిస్తే అమ్మేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారుల నిర్ణయాలు, సీసీఐ నిబం ధనలు రైతుకు కష్టాలు తెచ్చిపెడుతున్నాయి. ఏరిన పంటను అమ్మేందుకు రైతులు తిప్పలు పడుతున్నారు. పత్తిని కొనుగోలు చేయాల్సిన సీసీఐ నిబంధనల పేరుమీద ఆంక్షలు విధిస్తుండటంతో రైతులు దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు 4,992 మంది రైతుల నుంచి 83,600 క్వింటాళ్లు పత్తిని కొనుగోలు చేశారు. ఇందులో సీసీఐ 56,700 క్వింటాళ్లు కొనుగోలు చేయగా 3,344 మంది విక్రయించారు. 1648 మంది రైతులు ప్రైవేట్ వ్యాపారులకు పత్తిని విక్రయించారు. 26, 900 క్వింటాళ్ల పత్తిని ప్రైవేటు వ్యాపారులు రైతుల వద్ద నుంచి కొనుగోలు చేశారు. సీసీఐ నామమాత్రంగానే కొనుగోలు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం పత్తికి 8,110 రూపాయలు ధర నిర్ణయించగా రైతులు మాత్రం 5 వేల నుంచి 7వేల మధ్యనే క్వింటా అమ్మకాలు చేస్తున్నారు. రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో వ్యాపారులకే అమ్మకాలు చేస్తున్నారు. కపాస్ కిసాన్ యాప్ వల్ల తమకు ఇబ్బందులు వస్తున్నాయని రైతులు ఆందోళన చెందుతున్న సీసీఐ మాత్రం సడలించడం లేదు. సీసీఐ నిబంధనలకు వ్యతిరేకంగా నేటి నుంచి వ్యాపారులు అన్ని మార్కెట్‌లు జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు నిలిపివేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు కొనుగోలు చేపట్టామని ప్రకటించారు. జిల్లాలో ఈ ఏడాది 3.30 లక్షల ఎకరాలు పత్తి వేసినట్లు వ్యవసాయశాఖ అధికారులు నివేదికల్లో వెల్లడించారు. కాగా అకాల వర్షాలు, మోంథా తుఫాన్ వరదలతో పత్తికి భారీగా నష్టం వాటిల్లింది. జిల్లాలో సుమారు 10వేల ఎకరాల్లో నష్టం వాటి ల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. అకాల వర్షాల వల్ల ఎకరాకు దిగుబడి తగ్గితే 8 క్వింటాళ్లుగా వస్తుందని ప్రాథమికంగా అంచనా వేశారు. జిల్లాలో ఈ ఏడాది 38 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుం దని ఉన్నతా ధికారులు ఇచ్చిన నివేదికల ఆధారంగా12 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ఇచ్చింది. ఈ సంవత్సరం నాల్గు న్నర లక్షల క్వింటాల వరకు దిగుబడి వస్తుందని అంచనా వేశారు. వర్షాలకు పంట దెబ్బతినగా ఉన్న పత్తిని ఇంట్లో నిల్వ చేసే పరిస్థితి లేక మార్కెట్‌కు రైతులు తీసుకువస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం పత్తికి 8110 రూపాయలు ధర నిర్ణయించగా రైతులు మాత్రం 5వేల నుంచి 7 వేల మధ్యనే క్వింటాలు అమ్మకాలు చేస్తున్నారు. సీసీఐ ఈ సంవత్సరం కొత్త నిబంధనలు తీసుకువచ్చింది. పత్తి అమ్మకాలు చేసే రైతులు తప్ప నిసరిగా కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకోవాలని నిబందనలు పెట్టింది. పత్తి తేమ 8 శాతం లోపు ఉంటేనే మద్దతు ధర క్వింటాలుకు 8110 రూపాయలు చెల్లించనున్నారు. అంతకంటే ఎక్కువగా ఉంటే పర్సంటేజీ పేరు మీద ధర తగ్గిస్తారు. పత్తి 12 శాతం తేమ కంటే ఎక్కువగా ఉంటే సీసీఐ కొనుగోలు చేయ దు. కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేయడం రైతులకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. సీసీఐ తెచ్చిన కొత్త నిబంధనలు రైతులతో పాటు వ్యాపారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులకు కష్టాలు తెచ్చిపెడుతుంది. జిన్నింగ్ మిల్లులకు గతంలో అన్నింటికి అవకాశం ఇచ్చేవారు. ప్రస్తుతం కొన్ని మిల్లులకు మాత్రమే అవకాశం ఇచ్చారు. అనుమతులు ఇచ్చిన మిల్లుల్లో కూడాఎల్-1,ఎల్-2, ఎల్-3 విధానాలు అమలు చేయడం వల్ల వ్యాపారులు సమస్యలను ఎదుర్కొంటున్నారు. అన్ని మిల్లులకు సమాన అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. సీసీఐ నిబంధనల వల్ల తాము కొనుగోలు చేయలేమని సమస్యను పరిష్కరించాలని గత నెలలోనే ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటి వరకు సమస్యలు పరిష్కరించ కపోవడం వల్ల నేటి నుంచి పత్తి కొనుగోళ్లను నిలిపివేస్తున్నామని కాటన్ అసోసియేషన్ ప్రకటించింది. పండించిన పత్తిని మద్దతు ధరకు అకాలు చేద్దామనుకున్న రైతులకు మాత్రం నిరాశే మిగులుతుంది. కాగా సీసీఐ విధించిన నిబంధనలను వ్యతిరేకిస్తూ జిన్నింగ్ యాజమాన్యాలు నేటి నుంచి నివరధిక బంద్ పాటిస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో సీసీఐతో పాటు ప్రైవేట్ కొనుగోళ్లు పూర్తిగా స్తంభించనున్నాయి. ఈ ఏడాది అధిక వర్షాలు పత్తి దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపాయి. అంతంత మాత్రంగానే చేతికొచ్చిన పంటను అమ్ముకుందామంటే సీసీఐ విధిస్తున్న కొర్రీలు రైతుల పాలిటశాపంగా మారుతున్నాయి. ప్రస్తుతం ఎకరాకు 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తోంది. అందులోనూ తేమశాతం 12వరకు ఉంటేనే అనుమ తిస్తుంది. అంతకు మించితే కొనుగోలుకు నిరాకరిస్తుంది. దీంతో అదనంగా పంట పండించిన రైతులు విధిలేని పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యాపారులకే విక్రయించు కోవాల్సివస్తోంది. కనీస మద్దతు ధర అటుంచితే పెట్టుబడులు సైతం అందని దుస్థితి. ఇప్పుడిప్పుడే కొనుగోళ్లు ఊపందుకుంటున్న తరుణంలో ట్రేడర్స్ బంద్ పాటిస్తున్నట్లు ప్రకటించడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి సీసీఐ నిబంధనలు సడలించేలా చొరవ చూపడంతో పాటు కొనుగోళ్లు చేపట్టాలని కోరుతున్నారు.

# బాలికల న్యూడ్ వీడియోలు

■ విద్యార్థినులు స్నానం చేస్తుండగా క్యాప్చర్ ■ హాస్టల్ వార్డెన్ ఆనందరావు దారుణం
■ పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు ■ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలింపు..
■ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్..
■ ఆదిలాబాద్ జిల్లా బేల మండలం చాంద్‌పల్లి ఆశ్రమ పాఠశాలలో ఘటన
■ ఆశ్రమ పాఠశాలకు వచ్చిన షీ టీం అధికారులకు విషయం తెలిపిన బాలికలు

బేల, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)



విదార్థుల ఆలనా పాలన చూడాల్సిన హాస్టల్ వార్డెన్ వారిపై దారుణానికి తెగబడ్డాడు. విద్యార్థులు స్నానం చేస్తుండగా, చాటుగా ఆ వీడియోలు తీసాడు. ఆదిలాబాద్ జిల్లా బేల మండలం చాంద్‌పల్లి ఆశ్రమ పాఠశాలలో వార్డెన్‌గా పనిచేస్తున్న జి.ఆనందరావు హాస్టల్లో బాలికలు స్నానం చేస్తు న్నప్పుడు వీడియోలు తీశాడు. ఇటీవల ఆ పాఠశాలకు వచ్చిన షీ టీమ్ అవగాహన కార్యక్రమంలో బాలికలు ఈ విషయం షీ టీమ్ అధికారులకు చెప్పారు. ఈ ఘటనపై షీ టీమ్ పోలీసులు బేల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శుక్రవారం రాత్రి ఆనందరావుపై పోక్సో కేసు వేసి శనివారం రిమాండ్‌కు పంపించారు. తాజాగా వార్డెన్ జి.ఆనందరావు విధుల సస్పెండ్ చేస్తూ గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అంబాజీ ఉత్తర్వులు జారీ చేశారు.

# జిల్లాపై చలి పంజా...



■ వణికిస్తున్న చలి-పులి
■ సింగిల్ డిజిట్‌కు కనిష్ట ఉష్ణోగ్రతలు
■ బజార్‌హత్నూర్‌లో 8.4 డిగ్రీలు నమోదు
■ చిన్నారులు, వృద్ధులకు ఇబ్బందులు

ఆదిలాబాద్ ప్రతినిధి, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)

జిల్లాపై చలి పంజా విసురుతోంది. శీతల గాలుల ప్రభావంతో కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. జనం గజగజ వణుకుతున్నారు. ఆదివారం జిల్లాలోని పలు మండలాల్లో సింగిల్ డిజిట్‌గా నమోదయ్యాయి. ఉదయం పది దాటితే తప్ప బయటకు రాలేని పరిస్థితి ఉండగా సాయంత్రం 5గంటల నుంచే చలిగాలుల ప్రభావం కనిపిస్తోంది. ముఖ్యంగా ఏజెన్సీ, అటవీ ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న పల్లెలను మంచు దుప్పటి కప్పేస్తోంది. ప్రజలు చలి మంటలు వేసుకుని ఉపశమనం పొందుతున్నారు. మరో వైపు చిన్నారులు, వృద్ధులు, అస్తమా రోగులు చలికి ఇబ్బందులు పడుతున్నారు. అలాగే వేకు వజామున పాల వ్యాపారులు, పేపర్ బాయ్స్, కూరగాయల వ్యాపారులు, మున్సిపల్ స్వచ్ఛ కార్మికులు వణుకుతూనే తమ పనుల్లో నిమగ్నమవుతున్నారు. పొగమంచు కారణంగా ఉదయం వేళలోనూ లైట్లు వేసుకుని నడపాల్సి వాహనదారులు పేర్కొంటున్నారు. రానున్న నాలుగు రోజుల పాటు కనిష్ట ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశం ఉందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. చలితీవ్రత పెరగడంతో ఉన్ని వస్త్రాలకు డిమాండ్ ఏర్పడింది. జిల్లా కేంద్రంలో వెలిసిన విక్రయ కేంద్రాలు రద్దీగా మారుతున్నాయి. బజార్హిహత్నూర్ అత్యల్పం.. జిల్లాలో ఆదివారం బజార్‌హత్నూర్‌లో 8.4డిగ్రీ అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. బోథ్‌లో 9.0, సాత్నాల, నేరడిగొండలో 9.5, సొనాలలో 9.6, ఆదిలాబాద్ రూరల్‌లో 9.8, భీంపూర్‌లో 9.9, ఆదిలాబాద్ అర్బన్‌లో 10.1, తలమడుగులో 10.3, మావలలో10.4, తలమడుగులో10.7, తాంసిలో 10.8, గుడిహత్నూర్‌లో 11.3, ఇంద్రవెల్లిలో 11.4, సిరికొండలో 11.6, ఇచ్చోడ, ఉట్నూర్‌లో 12.4, బేలలో 12.6, గాదిగూడలో 12.9, నార్నూర్ 13.2, భోరజ్, జైనథ్ మండలాల్లో 14.1 డిగ్రీల సెల్సియస్ నమోదయ్యాయి.



## ఆటో బోల్తాపడి ఒకరి మృతి

**సిర్పూర్ (టి), నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
సిర్పూర్ (టి)మండల కేంద్రం నుంచి చిలపల్లి వైపు ప్రయాణికులతో వెళ్తున్న ఆటో అదుపుతప్పి ఆదివారం తెల్లవారుజామున బోల్తా పడింది. ప్రమాదంలో లింబుగూడకి చెందిన సిడాం భీంరావు అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలో ప్రయాణిస్తున్న మిగతా ప్రయాణికులు, ఆటో డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డారు. ఎస్సై సురేష్ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహం ఆసుపత్రికి తరలించారు.

### పురుగుల మందు తాగి
## యువకుడి ఆత్మహత్యాయత్నం

**రెబ్బెన, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**



రెబ్బెన మండలం గంగాపూర్‌కు చెందిన ముంజం సంతోష్ అనే యువకుడు ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు అతడిని రెబ్బెన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి నుంచి బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు.

### తల్లిని కాపాడేందుకు వెళ్లి
## నీటిలో మునిగి కొడుకు మృతి

**లోకేశ్వరం, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
వాగులో దూకిన తల్లిని రక్షించడానికి వెళ్లి గల్లంతైన కుమారుడి మృతదేహం లభ్యమైంది. ఈ విషాద ఘటన బాసర మండలంలోని టక్లీ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కుటుంబ కలహాలతో శనివారం గ్రామ సమీపంలోని వాగులోకి తల్లి స్వరూప(58) దూకి మృతిచెందింది. తల్లిని రక్షించడానికి ఆమె కుమారుడు శ్రీనివాస్ కూడా వాగులోకి దూకాడు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. గజ ఈతగాళ్లతో వాగులో గాలింపు చర్యలు చేపట్టగా.. ఆదివారం శ్రీనివాస్ (28) మృతదేహం లభ్యమైంది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు.

### రోడ్డు ప్రమాదంలో
## అంగన్వాడీ ఆయా మృతి

**రెబ్బెన, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మండలంలోని బుద్దానగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అంగన్వాడీ అయా మృతిచెందింది. ఎస్సై వెంకటకృష్ణ కథనం ప్రకారం.. మండలంలోని కొండపల్లికి చెందిన తారాబాయి అంగన్వాడీ ఆయాగా పని చేస్తోంది. అదే గ్రామానికి చెందిన దాదాబాయితో కలిసి తారాబాయి తనకున్న బుద్దానగర్ సమీపంలో చేసుకు వద్దకు ఆదివారం వెళ్లింది. పనులు ముగించుకున్న తర్వాత బైక్‌పై వస్తున్నారు. మార్గమధ్యలోని వెనుక వైపు నుంచి వస్తున్న లారీ ఢీకొట్టింది. తారాబాయి, దాదా బాయిలకు తీవ్రగాయాలయ్యాయి. తారాబాయిని కుటుంబ సభ్యులు ఆటోలో ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. మృతురాలి తమ్ముడు శంకర్ ఫిర్యాదుతో లారీడ్రైవర్ బాదల్ సుక్లాపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# కొత్తగూడ చెక్‌పోస్ట్ వద్ద అటవీ శాఖ ఫాస్టాగ్ చెక్‌పోస్ట్ మూసివేత

- అటవీ శాఖ అధికారులను నిలదీసిన ఎమ్మెల్యే..
- తనకు తెలియకుండా ఎలా ప్రారంభిస్తారని ఆగ్రహం
- లోకల్ వాహనాలకు డబ్బులు వసూలు చేయొద్దు
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చెక్‌పోస్టు మూసివేత





**ఉట్నూర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ మండలంలోని కొత్తగూడలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫాస్టాగ్ పోస్టును అటవీశాఖ అధికారులు మూసివేశారు. అటవీ శాఖ అధికారులు స్థానిక ఎమ్మెల్యేకు తెలియకుండా ఫాస్టాగ్ చెక్ పోస్ట్‌ను ప్రారంభించడంతోపాటు స్థానిక వాహనాలకు కూడా పన్నులు వసూలు చేస్తున్నారని తెలియడంతో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఈనెల 12న స్థానిక నాయకులతో కలిసి చెక్‌పోస్ట్‌ను సందర్శించారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా ఫాస్టాగ్ చెక్‌పోస్టు ఎలా ప్రారంభిస్తారని అటవీ ఉద్యోగులపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. చెక్‌పోస్ట్ విధివిధానాలు తెలిసే వరకు చెక్‌పోస్ట్‌ను మూసివేయాలని ఎమ్మెల్యే అటవీశాఖ రాష్ట్ర అధికారులను ఆదేశించారు. దీంతో అటవీ శాఖ అధికారులు ఫాస్టాగ్ చెక్‌పోస్ట్‌ను తాత్కాలికంగా మూసి వేశారు. చెక్‌పోస్ట్ విధి విధానాలపై ఉన్నతాధికారుల ఆదేశాల నుంచి ఆదేశాలు వచ్చే వరకు తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. కాగా ఫాస్టాగ్ ఏర్పాటు చేయడంతో స్థానిక వాహనదారులకు ఇబ్బందిగా మారిందని, స్థానికులకు చార్జీల వసూలులో మినాహాయింపు ఇవ్వాలని స్థానిక వాహనదారులు కోరుతున్నారు.

# ఆన్‌లైన్ మోసంలో మరో ఇద్దరి అరెస్ట్



**కాగజ్‌నగర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
ట్రేడింగ్‌లో పెట్టుబడి పెట్టించి మోసగించిన ఇద్దరిని పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. కాగజ్‌నగర్ పోలీసు స్టేషన్‌లో ఆదివారం ఈమేరకు డీఎస్పీ వహీదుద్దీన్ వివరాలు వెల్లడించారు. పట్టణానికి చెందిన ఓ మహిళ వాట్సాప్ ద్వారా ట్రేడింగ్‌లో రూ.76,50,000 పెట్టుబడి పెట్టి మోసపోయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించింది. ఫేక్ స్క్రీన్‌షాట్‌లు, తప్పుడు హామీలతో బాధితురాలిని మోసం చేసిన ముఠా సభ్యులు తర్వాత వాట్సాప్ గ్రూప్‌లను డిలీట్ చేశారు. ఈ కేసులో గతంలో ఇద్దరు నిందితులను పట్టుకున్నారు. మహారాష్ట్రలోని పుణెకు చెందిన సంతోషుశాల్ చంద్‌తౌవర్ బ్యాంకుకు వచ్చే పరిచయాలు ఉప యోగించి మోసాల్లో మధ్యవర్తిత్వం చేశాడు. మేథాదేశ్‌పాండే పేరుతో యాక్సిస్ బ్యాంక్‌లో ఖాతా తెరిపించి ట్రేడింగ్ లావాదేవీలతో ఉపయో గించాడు. మరో నిందితుడు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన పటేల్ ధవల్ కుమార్ గండాలాల్‌ను పట్టుకుని విచారించగా జై పటేల్ తదితరులతో కలిసి సోమనాథ్ ఎంటర్‌ప్రైజెస్ పేరిట నకి లీపత్రాలు సృష్టించి యాక్సిస్ బ్యాంక్ సేవింగ్ ఖాతా, బంధన్ బ్యాంక్‌లో కరెంట్ ఖాతా తెరిపించి మోసాలకు పాల్పడినట్లు అంగీకరించారని డీఎస్పీ తెలిపారు. ఈ కేసులో ప్రమేయం ఉన్నవారిని త్వరలో పట్టుకుంటామన్నారు. నిందితులను పట్టుకునేందుకు కృషిచేసిన ఎస్సైలు సుధాకర్, ప్రశాంత్, యాదగిరి, సిబ్బంది సంపత్, రవిచంద్ర, పఠాన్ సబీనబీలను అభినందించారు. సమావేశంలో సీఐ ప్రేం కుమార్, ఎస్సై సుధాకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



### హత్యాయత్నం చేసిన
## నిందితుడి అరెస్ట్

**నిర్మల్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
ఒకరిపై కత్తి దాడి చేసి హత్యాయత్నం చేసిన నిందితుడిని అరెస్టు చేసినట్లు రూరల్ సీఐ కృష్ణ తెలిపారు. రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఈమేరకు వివరాలు వెల్లడించారు. జిల్లా కేంద్రం శివారులోని వైఎస్సార్ నగర్ కాలనీకి చెందిన షేక్ సద్దాం తన అన్నకు గంజాయి, ఇతర చెడు అలవాట్లు చేస్తున్నాడనే నెపంతో అదే కాలనీకి చెందిన సయ్యద్ సమీర్‌పై శనివారం రాత్రి కత్తితో దాడి చేసి గాయపర్చాడు. బాధితుడు నిజామాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇదిలా ఉండగా ఆదివారం సద్దాం తన ఇంట్లో ఉన్నాడనే పక్కా సమాచారంతో రూరల్ ఎస్సై లింబాద్రి, సిబ్బంది వెళ్లి అతన్ని అరెస్టు చేశారు. కత్తి, ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

# అడెల్లి పోచమ్మను దర్శించుకున్న జడ్జిలు

**సారంగాపూర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
సారంగాపూర్ మండలం అడెల్లి గ్రామంలోని శ్రీ మహా పోచమ్మ, ఎల్లమ్మ తల్లిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి, సీనియర్ సివిల్ జడ్జి రాధిక, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవిష్య ఇవాళ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ న్యాయమూర్తులను సన్మానించి, తీర్థప్రసాదాలు అందజేసింది. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ పాల్గొన్నారు.



### ప్రభుత్వ ఎస్సీ హాస్టల్
## విద్యార్థులకు వన భోజనాలు

**తాంసి, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు ప్రకృతి ఆస్వాదించి ఉత్సాహంగా గడపాలనే ఉద్దేశ్యంతో వన భోజనాల కార్యక్రమం నిర్వహించినట్లు కప్పర్ల ఎస్సీ బాలుర హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం తాంసి మండలంలోని కప్పర్ల ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులకు స్థానిక పల్లె ప్రకృతి వనంలో వన భోజన కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతితో మమేకమై భోజనాలు చేసి ఆట పాటలతో గడిపారు.



## నేటి నుంచి వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్

**నిర్మల్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
పర్యావరణ విద్య కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్, 18న బైంసాలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు డీఈవో భోజన్న, ఎన్జీసీ సమన్వయకర్త మోహన్ రావు ఆదివారం తెలిపారు. గూగుల్ ఫామ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న పాఠశాలలు ఆయా వేదికల్లో ఉదయం 9.30 గంటలకు తమ ప్రదర్శనతో పాటు ఇద్దరు విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడు రిపోర్టు చేయాలని పేర్కొన్నారు. ఉత్తమ ప్రదర్శనకు నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు అందించనున్నట్లు తెలిపారు. అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు.

## బాసరకు పోటెత్తిన భక్తులు

**బాసర, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
బాసర శ్రీజ్ఞాన సరస్వతి ఆలయంలో భక్తులు పోటె త్తారు. ఆదివారం సెలవు కావడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర నుంచి తరలి వచ్చారు. గోదావరి నదిలో పుణ్యస్నానాల అనంతరం అమ్మవారిని దర్శనం కోసం బారులు తీరారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. తల్లిదండ్రులు చిన్నారులకు అక్షరాభ్యాసంతోపాటు, కుంకుమార్చన, సత్యనారాయణ వ్రతపూజలు నిర్వహించారు. ఆలయ ఈవో అంజనాదేవి, ఎస్సై శ్రీనివాస్ ఏర్పాట్లు చేశారు.








# ఖానాపూర్‌లో పొద్దు పొడుపు బొజ్జన్న అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

## కాలనీవాసుల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
పొద్దు పొడుపు బొజ్జన్న అడుగు కార్యక్రమంలో భాగంగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదివారం ఉదయం ఖానాపూర్ పట్టణంలోని పలు వార్డులలో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ నీటి సమస్యలు మరియు పారిశుద్ధ్య సమస్యలను గురించి కాలనీ వాసులతో ముచ్చటించారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ వార్డులలో ఏవైనా సమస్యలు ఉంటే మున్సిపాలిటీ అధికారులకు లేదా అందుబాటులో ఉన్న నాయకులు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, మాజీ కౌన్సిలర్‌లకు తెలపాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచిస్తూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఏమైనా అడ్డంకులు ఉంటే తమకు తెలపాలని వారితో అన్నారు. కాగా ఎమ్మెల్యే వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, పట్టణ అధ్యక్షులు రమేష్, షౌకత్ పాషా, జన్నరపు శంకర్, పర్మి సురేష్, తూము చరణ్, తదితరులున్నారు.



## కోలాం గిరిజనుల ధర్నా
# విజయవంతం చేయాలి
### కొలా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సొనేరావ్

**ఉట్నూర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
అటవీ ఉత్పత్తులు సేకరిస్తూ, పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న జిల్లాలోని కొలాం కులస్తుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉట్నూర్‌లో ఐటీడీఏ కార్యాలయం చేపట్టనున్న ధర్నాకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీ కొలాం కులస్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆదిమ గిరిజన కొలాం సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొడప సొనేరావు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏళ్లుగా గుడిసేలు వేసుకోని జీవనం కొనసాగిస్తున్న కొలాం కులస్తులు పక్కా ఇళ్లు నిర్మించుకున్నేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం జన్మన్ పథకం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంటి నిర్మాణాల కోసం ఉన్న గుడిసేలను తొలగించి ఇంటి నిర్మాణం కోసం కొలతలు వేసి ముగ్గులు సైతం అధికారులు వేయడం జరిగిందన్నారు. కానీ ఇంటి నిర్మాణాలను చేపట్టకుండా అటవీ శాఖ అధికారులు అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఉన్న ఇంటిని తొలగించుకోవడంతో నివాసం ఉండేందుకు గుడిసే కూడా లేకపోవడంతో కొలాం కులస్తులు చలిలో చిన్న పిల్లలతో పాటు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంతో పాటు పీఎం జన్మన్ నిధులు పూర్తి స్థాయిలో విడుదల చేయాలన్నారు. పీఎం, సీసీడీపీ నిధులకు సంబంధించి అధికారులు స్వేత పత్రం విడుదల చేయాలన్నారు. ఐటీడీఏ లో ఖాళీగా ఉన్న పోస్టులను పీవీటీజీ నిరుద్యోగులతో భర్తీ చేయాలన్నారు. పోడు భూములకు అటవీ హక్కు విరాసత్ అయిన వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు జిల్లా అధికారులకు విన్నవించినా స్పందన లేకపోవడంతోనే ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజు, సూరు యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శి భీము, తుకారాం, రమేష్, లక్ష్మణ్, భీంరావ్, నాగుబాయి ఉన్నారు.

# నాగోబా జాతరకు శాశ్వత మౌలిక వసతులు కల్పించాలి

### సీఎం సలహాదారుడు వేంనరేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసిన సోయం, మెస్రం వంశీయులు



**ఇంద్రవెల్లి, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా ఆలయ అభివృద్ధితో పాటు జనవరిలో ప్రారంభమయ్యే జాతరకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత మౌలిక సదుపాయాలను కల్పించాలని మాజీ ఎంపీ సోయం బాపురావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు మెస్రం వంశీయులు సీఎం ముఖ్య సలహాదారుడు వేం.నరేందర్ రెడ్డిను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వినతి పత్రం అందజేశారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో జనవరి 22న జరిగే నాగోబా మహాజాతరకు ప్రజల సౌకర్యార్థం అన్ని రకాల శాశ్వత మౌలిక వసతులను కల్పించాలని, అభివృద్ధి పనులకు సైతం వెంటనే ప్రారంభించాలని కోరారు. కేస్లాపూర్ గ్రామ పంచాయతీను ఆదర్శ గ్రామపంచాయతీగా గుర్తించి, 150 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలన్నారు. ఆశ్రమ బాలికల పాఠశాలను అప్ గ్రేడ్ చేసి, అందులో డిజిటల్ తరగతులు నిర్వహించాలన్నారు. ఏకలవ్య పాఠశాలను మరింత అభివృద్ధి చేసి, కేస్లాపూర్ గ్రామంలో మినీ క్రీడా మైదానం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేస్లాపూర్ నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకటరావు, దేవారి మెస్రం బాదిరావు, ఆలయ పూజారి మెస్రం షేకు, మాజీ సర్పంచ్ నాగనాథ్, కేస్లాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కోట్నాక్ భారికరావు, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట్నాక్ కోసేరావు, పెందూర్ గణేశ్, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు కైలాశ్, విఠల్ పాల్గొన్నారు.

# వారికి ప్రసవం పునర్జన్మే

- పురిటినొప్పులతో ఎడ్లబండిపై..
- అవస్థలు పడుతూ వాగు దాటిన నిండుగర్భిణి
- సరైన రోడ్డు లేక..అంబులెన్స్ రాలేక గర్భిణీల తిప్పలు
- అటవీప్రాంత గ్రామాలకు రోడ్లు లేక అవస్థలు
- అంబులెన్స్‌లు ఊడా వెళ్లలేని దుస్థితి
- ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాగులు.. వంకలు దాటుతున్న నిండు గర్భిణులు
- దవాఖానకు చేరే వరకూ ప్రత్యక్ష నరకం



**దహెగాం, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మారుమూల గిరిజన గూడేలకు సరైన రోడ్డు లేక అంబులెన్స్ రాని పరిస్థితి నెలకొన్నది. దీంతో ఆదివాసీలు అత్యవసర పరిస్థితుల్లో అవస్థలు పడుతున్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని దహెగాం మండలంలోని పెసర్‌కుంట గ్రామపంచాయతీ పరిధిలోని మురళిగూడకు చెందిన కుమ్రం వనితకు ఆదివారం పురిటి నొప్పులు రాడంతో కుటుంబ సభ్యులు 108 అంబు లెన్స్‌కు సమాచారం అందించారు. గ్రామానికి వచ్చేదారిలో డోరుమల్లి



వాగు దాటి అంబులెన్స్ రాలేకపో యింది. దీంతో పురిటినొప్పులతో అవస్థలు పడుతున్న గర్భిణిని గుంతల రోడ్డు మీదుగా ఎడ్లబండిపై కిలోమీటర్ దూరంలోని వాగు దాటించి అంబులెన్స్ ఎక్కించారు. వనితను దహెగాంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకు రాగా ఆడ శిశువుకు జన్మనిచ్చింది. తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. పురిటినొప్పులతో ఆ నిండు గర్భిణీ పడ్డ నరకయాతనను చూసైన ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఖబ్రాస్తాన్‌లో పిచ్చి మొక్కలు
# తొలగించిన యువకులు



**ఉట్నూర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ఖాబ్రస్థాన్‌లో ఎపుగా పెరిగిన పిచ్చిమొక్కల వల్ల ఎదురవుతున్న ఇబ్బందుల గుర్తించిన స్థానిక యువకులు డబ్బులు పోగుచేసుకొని మొక్కల నాశిని స్ప్రేను తీసుకొచ్చి స్వచ్ఛందంగా ఖబ్రస్థాన్‌లో పిచ్చి మొక్కల చల్లి మొక్కలను తొలగించెందుకు శ్రమించారు. పట్టణా నికి చెందిన యువకులు వాజీద్ వాలిద్ వసీమ్, నాయబ్, రయాన్, సలాం, ముబషీర్, రెహన్, నయీమ్, అర్షద్, అంజాద్ ఖాన్ ఈ శ్రమదానంలో పాల్గొన్నారు.

